Estd. 1928

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

Public Trust Regd. No. F-801 (Bom), Societies Regd. No. 1258/1943-44
10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400 014, Tel.: 24144377 / 24144388, Fax: 24119832
E-mail: mahasabha@gmail.com Certificate of 80-G u/s of the I.T. Act No.: DIT(E)/MC/80G/277/2009-10 Web: www.bamsg.org

సంపుటి - 81 సంచిక - 01 జులై - 2015

# దర్పణం

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..





**పోతు రాజారాం**
చైర్మెన్, ధర్మకర్తల మండలి



**అనుమల్ల రమేశ్**
కార్యదర్శి, ధర్మకర్తల మండలి



**సంగం ఏక్‌నాథ్**
అధ్యక్షుడు



**యాపురం వెంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి

# ధర్మకర్తలమండలి 2015-2016


Pothu Rajaram
Chairman : BOT


Anumalla Ramesh
Secretary : BOT


Margam Rajpal
BOT Member


Rajgiri Ashok
BOT Member


Marry Janardhan
BOT Member


Neela Nageshwar
BOT Member

# కార్యనిర్వహక వర్గం 2015-2016


Sangam Eknath
President


Yapuram Venkateshwar
General Secretary


Dyavarishetty Gangadhar
Vice President - Admin.


Vemula Manohar
Vice President - Cultural


Sangeveni Ravindra
Vice President - Lit. & Gym.


Yeligeti Rajkumar
Joint Secretary - Admin.


Allam Nageshwar Rao
Joint Secretary - Cultural


Pitla Balakrishna
Joint Secretary - Lit. & Gym.


Badugu Vishwanath
Treasurer


Katukam Ganesh
P.R.O


Macha Sujata
Committee Member


Gali Muralidhar
Committee Member


Chiluveri Govardhan
Committee Member


Kasturi Hariprasad
Committee Member


Dr. Gujjeti Gangadhar
Committee Member


Bommakanti Kailash
Committee Member


Dr. Dantala Purshottam
Committee Member


Ganji Govardhan
Committee Member


Bhoga Sadanand
Co.Opted Member


Vasala Gangadhar
Co.Opted Member


Turaga Jayasyamala
Ex-Officio Member


Yattam Latha
Ex-Officio Member

# ది బాంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400 014, Tel.: 24144377 / 24144388, Fax: 24119832

E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org

**దర్పణం** తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక జులై - 2015



అధ్యక్షులు / సారథ్యం
**సంగం ఏక్‌నాథ్**

ప్రధాన కార్యదర్శి / సహకారం
**యాపురం వెంకటేశ్వర్**

ఉపాధ్యక్షులు / సంపాదకులు
**సంగెవేని రవీంద్ర**

సంపాదక వర్గం

**ద్యావరిశెట్టి గంగాధర్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా విభాగం

**వేముల మనోహర్,**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక విభాగం

**యెలిగేటి రాజ్‌కుమార్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా విభాగం

**అల్లం నాగేశ్వరరావు**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక విభాగం

**పిట్ల బాలక్రిష్ణ**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా విభాగం

**బడుగు విశ్వనాథ్**
కోశాధికారి

**కటుకం గణేశ్**
ప్రజా సంబంధాల బాధ్యులు

సంపాదక సహకారం
**గాలి మురళీధర్**


## చెప్పాలనుంది..

నమస్కారం...!

ప్రపంచంలో మార్పు తప్ప మరేదీ శాశ్వతం కాదు. మార్పును కోరుకోవడమే కాకుండా మార్పును ఆహ్వానించాలి కూడా.. మారుతున్న సమాజంలో, ఆధునిక ప్రగతిశీల యుగంలో మనమూ మారాలి. మార్పు ఒక ప్రవాహం లాంటిది. ప్రవాహం సక్రమంగా ఉంటే స్వచ్ఛత పెరుగుతుంది.

మహాసభ కార్యవర్గం కూడా మారింది. జూన్ 21 నాడు జరిగిన ఎన్నికల్లో మీ అందరి సహాయ సహకారాలతో నూతన కార్యవర్గం పదవీబాధ్యతలు చేపట్టింది. మీ అందరికీ ధన్యవాదములు.

మాకు మీరందించిన పదవుల్ని కేవలం బాధ్యతగానే భావిస్తామనీ, అధికార ఆర్భాటాలకు, ఆధిపత్య ధోరణికి దూరంగా ఉంటూ, మహాసభ పునర్నిర్మాణానికి అంకితమవుతామనీ, దాంతో పాటే ప్రతి నెలా నాణ్యమైన సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ముంబయి పరిసర ప్రాంతాల్లోని తెలుగువారి మనుగడకు, ఉనికికి సరైన గుర్తింపును, గౌరవాన్ని తీసుకొచ్చేందుకు, పెంపొందించేందుకు మా వంతుగా కృషి చేస్తామనీ హామీ ఇస్తున్నాం.

కార్యవర్గం మారిన ప్రతిసారీ సభ్యుల్లో కొత్త అంచనాలు, కొత్త ఆకాంక్షలు పురివిప్పు కుంటాయనే విషయం మాకు తెలుసు. మీ అంచనాలకు తగినట్లుగానే మా హయాంలో అభివృద్ధికి చెందిన అన్ని రంగాల్లో మేం మా సేవలందిస్తాం.

చెప్పింది చేస్తాం... చెప్పనివి కూడా చేస్తాం.. మీ అభిమానానికి మచ్చరాకుండా మసులు కుంటాం. వివాదాలకు, విమర్శలకు దూరంగా ఉంటూ, సభ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ మీ తులాభారంలో మీ ఆకాంక్షలకు సమానంగా సరితూగుతామనీ మరొక్కసారి వాక్కానిస్తున్నాం. భాషా, సంస్కృతి, కళల పరిరక్షణతో పాటు తెలుగువారి ఐక్యతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఎంతో ఉంది. దానికోసం మేం తప్పకుండా కృషి చేస్తాం.

కానీ,

మాకు తగిన సలహాలు ఇచ్చి, సహకరించి, ప్రోత్సహించి ముందుకు సాగేలా చేయాల్సిన గురుతర బాధ్యత కూడా మీ మీద ఉంది.

రండి..! మీరూ, మేమూ కలిసి 'మనం' అవుదాం..! జన జాగృతిని పెంపొందిద్దాం..!

మీరందరికీ మరొక్కసారి ధన్యవాదములతో...

| | |
|---|---|
| సంగం ఏక్‌నాథ్ | యాపురం వెంకటేశ్వర్ |
| అధ్యక్షుడు | ప్రధాన కార్యదర్శి |

**ఈ సంచికలో...** **మహాసభ కార్యక్రమ వివరాలు, కవితలు, కథలు, వింతలు విశేషాలు, వ్యాసాలు...వార్తలు జోక్స్... కార్టూన్‌లు, ఇంకా ... మీకు నచ్చే, మీరు మెచ్చే, ఎన్నో ఫీచర్స్...**

**జరిగిన కార్యక్రమాలు**

**ఆంధ్రమహాసభలో ఎన్నికలు**
**తేది:21.6.2015**



# ఆంధ్రమహాసభలో ఎన్నికలు



**దాదాపు తొమ్మిది దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక 'ది బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా' కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.**

షెడ్యూల్డు ప్రకారం తేదీ:21.6.2015 రోజున మహాసభ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సభావేదికపై అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, కార్యదర్శి మంతెన రమేశ్, కోశాధికారి రాపెల్లి పరమేశ్వర్ ఆసీనులయ్యారు.

సభకు స్వాగతం పలికన తర్వాత ఎజెండా అనుసారం సభ్యుల మధ్య పలు అంశాలపై చర్చలు సవిస్తారంగా జరిగాయి. కొన్ని వాదోపవాదాలు, సందేహనివారణలు, సమస్యలపై ఆక్షేపణలు లాంటివెన్నో జరిగాయి. (ఇందుకు సంబంధించిన మినిట్స్ సభికులకు తర్వాత ఎట్లాగు అందుతాయి గనక ఇక్కడ వివరాల్లోకి వెళ్ళడం లేదు.)

భోజనానంతరం...

పగలు రెండు గంటలకు ఎన్నికలు ప్రారంభం అయ్యాయి. ఒకవైపు భోరున వర్షం. కుండపోతగా కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా అభ్యర్థుల ప్రచారాలు ఎంతో ఆర్భాటంగా సాగాయి.

ఈసారి ఎన్నికల్లో మూడు ప్యానెళ్ళు పాల్గొన్నాయి. 'మనం' ప్యానెల్ నుండి అనుమల్ల రమేశ్, పోతు రాజారాం, మగ్గి జనార్ధన్, గజం సుదర్శన్, యెల్డి సుదర్శన్ పద్మశాలి ధర్మకర్తల అభ్యర్థులుగా, సంగం ఏక్‌నాథ్ అధ్యక్ష అభర్థిగా, వాసాల శ్రీహరి (వంశీ) ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా, అల్లం నాగేశ్వరరావు, బడుగు విశ్వనాథ్, బండి దామోదర్, బట్టు సుశీల, బిల్లా సూర్య ప్రకాశ్, డా॥దంతాల పురుషోత్తం, ద్యావరిశెట్టి గంగాధర్, గంజి గోవర్ధన్, కటుకం గణేశ్, పిట్ల బాలక్రిష్ణ, సాదుల రమేశ్, సంగె వేని రవీంద్ర, సురుకుట్ల సురేశ్, వాసాల కిషన్, వేముల మనోహర్, యెలిగేటి రాజ్‌కుమార్ కార్యవర్గ సభ్యులుగా బరిలోకి దిగారు.

గతంలో ప్రగతి ప్యానెల్ నుండి అధ్యక్షుడిగా ఎంపికైన సంకు సుధాకర్ ఈసారి జాగృతి ప్యానెల్ నుండి అధ్యక్ష అభ్యర్థిగా, యాపురం వెంకటేశ్వర్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు అభినయ ప్యానెల్ నుండి రాధామోహన్ అధ్యక్ష అభ్యర్థిగా, కంటె అశోక్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా బరిలో నిలిచారు

ఈ రెండు ప్యానెల్స్ నుండి ధర్మకర్తలుగా అశోక్ రాజ్‌గిరి, డా॥ జి. హరికిషన్, గుంటుక పరుశురాం, కె.బాబూరావు, నీల నాగేశ్వరరావు గారు పోటీ చేశారు. జాగృతి ప్యానెల్ నుండి పోటీ చేసిన బత్తుల శ్రీనివాసు, బొమ్మకంటి కైలాష్, చిలివేరి గోవర్ధన్, డా॥ గుజ్జెటి గంగాధర్, గాజుల గంగప్రసాద్, గాలి మురళిధర్, కె. నరెందర్ రెడ్డి, కస్తూరి హరిప్రసాద్, కస్తూరి సుధాకర్, మచ్చ సుజాత, మహేశ్వరం చంద్రశేఖర్, నక్క మనోహర్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, శెర్ల ప్రహ్లాద్ పద్నాలుగు మంది కార్యవర్గ సభ్యులు అభినయ ప్యానెల్ నుండి కూడా పోటీ చేయడం విశేషం.

జాగృతి ప్యానెల్ నుండి చక్కరికొట నందకిషోర్, సామలెటి శ్రీనివాస్ అనే మరో ఇద్దరు పోటీ చేశారు. అలాగే అభినయ ప్యానెల్ నుండి కూడా గంజి వెంకటేశ్వర్లు, గుర్రం కిషన్ అనే ఇద్దరు బరిలో నిలిచారు.

స్వతంత్ర్య అభ్యర్థిగా పిట్ల ప్రభాకర్ కూడా కార్యవర్గ సభ్యత్వం కోసం ఎన్నికల బరిలో పోటీ చేశారు. నామినేషన్ల విత్‌డ్రావల్ తర్వాత ప్రచార పర్వం వేడెక్కింది. అయితే గతంలో జరిగిన ఎన్నికల మాదిరిగా ఈసారి అనవసరమైన ఆర్భాటాలు లేకుండా ఎంతో హుందాగా ప్రచారాలు నిర్వహించడం విశేషంగా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఈ సారి ఓటరు మహాశయులు ఎలాంటి ప్రలోభాలకు, ప్రచారాలకు అంతగా స్పందించినట్లు అనిపించలేదు. పైగా తెలుగు మెడికో అసోషియేషన్ వారు ఇరు ప్యానెల్ సభ్యులతో సమావేశం జరిపి ఒకరకమైన పోస్ట్‌మార్టం నిర్వహించారు.

ఎందుకు మీకు ఓటు వేయాలి..? మీరేం చేయాలనుకుంటున్నారు..? గతంలో ఏం చేశారు..? అనేలాంటి ప్రశ్నలతో పోటీదార్లను కంగు తినిపించారు. ఓటర్లలో అవగాహన పెరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థకు మేలే కదా..!

ప్రచారాలు, సమావేశాలు, చర్చాగోష్ఠుల తర్వాత 21 జూన్ రానే వచ్చింది. ఎన్నికల ప్రచారానికి వర్షం అడ్డంకిగా మారినప్పటికీ, ఓటింగ్‌ను మాత్రం ఆపలేకపోయింది. నగరంలో



పలు చోట్ల నీళ్ళు నిండిపోయినా, బస్సులు, రైళ్ళు సక్రమంగా నడవక పోయినా ఓటరు మహాశయులు మాత్రం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నిజానికి ఓటింగ్ 5.30 గంటలకే ముగించాల్సి ఉండగా, భారీ వర్షం మూలంగా, ఓటర్లకు అనుకూలంగా ఉంటుందని ఒకగంట సమయాన్ని అంటే 6.30 వరకు పొడిగించారు. 734 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజానికి ఓటింగ్ శాతం మరింతా పెరిగే ఆస్కారం ఉన్నప్పటికీ భారీ వర్షం మూలానా జరగలేదు.

**<u>ఓట్ల లెక్కింపులో ఉత్కంఠ.</u>**

సాధారణంగా ఎన్నికల ఫలితాలను సభాప్రాంగణంలో బహిరంగ వేదికపై ఏర్పాటు చేసిన వెండితెరపై ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటారు. కానీ, ఈసారి వాసవి పల్ల సభాగృహంలో ఈ ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ఫలితాల కోసం అభ్యర్థులతో పాటు ఎందరో సభికులు కూడా హాలులో తీరిగ్గా, ఆసక్తిగా కూర్చున్నారు. అందరి మనస్సుల్లో ఉత్కంఠ చోటు చేసుకొంది. ఎనిమిది గంటల ప్రాంతంలో మొదటి రౌండ్ ఫలితాలను ప్రదర్శించారు.

ప్రతి రౌండ్‌కు ఉత్కంఠ పరాకాష్టకు చేరుకుంది. ముఖ్యంగా అధ్యక్ష పోటీలో సంకు సుధాకర్, సంగం ఏక్‌నాథ్‌ల మధ్య ఫలితాలు దోబూచులాడాయి.

అలాగే, ధర్మకర్తల్లో అయిదవ స్థానానికి మర్రి జనార్థన్, డా॥హరికిషన్, కె.బాబూ రావు గార్ల మధ్య విపరీతమైన పోటీ కనిపించింది. చివరి రౌండ్ వరకు సాగిన ఈ పోటీలో చివరకు అధ్యక్షుడిగా సంగం ఏక్‌నాథ్ తన సమీప అభ్యర్థి సంకు సుధాకర్ పై 35 ఓట్లతో విజయం సాధించారు. అధ్యక్షుడిగా విజయం సాధించిన సంగం ఏక్‌నాథ్ 'మనం' ప్యానెల్ నుండి పోటీ చేసిన విషయం విధితమే.. అభినయ ప్యానెల్‌కు చెందిన రాధామోహన్ మూడవ స్థానంలో నిలిచారు.

ప్రధాన కార్యదర్శి పోటీ ఫలితాలు టీ-20 పోటీలను తలపించాయి. మొదటి రౌండ్ నుండి అఖరి రౌండ్ వరకు సభికులకు రక్తపోటును తెప్పించే విధంగా ఉత్కంఠను కలిగించాయి. ఒకటి రెండు ఓట్ల వ్యత్యాసంతో చివరి వరకు 'మనం' ప్యానెల్ నుండి వాసాల శ్రీహరి (వంశీ), అభినయ, జాగృతి ప్యానెల్ నుండి పోటీ చేసిన యాపురం వెంకటేశ్వర్‌ల మధ్య సాగిన ఫలితాల పోటీలో చివరకు కేవలం ఒకే ఒక్క ఓటుతో యాపురం వెంకటేశ్వర్ విజయం సాధించారు. (మర్నాడు సాగిన రీ కౌంటింగ్‌లో నాలుగు ఓట్లతో యాపురం వెంకటేశ్వర్ తన విజయాన్ని పదిలం పరుచుకోవడం విశేషం)

పోటా పోటీగా సాగిన ధర్మకర్తల ఫలితాల్లో చివరికి రాజ్‌గిరి అశోక్ 473 ఓట్లతో మొదటి స్థానంలో నిలిచారు. 392 ఓట్లతో అనుమల్ల రమేశ్ రెండవ స్థానంలో, 346 ఓట్లతో పోతు రాజారాం మూడవ స్థానంలో, 302 ఓట్లతో మర్రి జనార్థన్ నాలుగవ స్థానంలో, నీల నాగేశ్వర్ 292 ఓట్లతో అయిదవ స్థానంలో నిలిచి విజయం సాధించారు.

కార్యవర్గ సభ్యుల్లో మనం ప్యానెల్‌కు చెందిన పది మంది సభ్యులుగా ఎంపికయ్యారు. జాగృతి, అభినయ ప్యానెల్స్ నుండి పోటీ చేసిన వారిలో ఆరుగురు సభ్యులు ఎంపికయ్యారు. 'మనం' ప్యానెల్ నుండి ఎన్నికైన వారిలో మొదటి స్థానంలో వేముల మనోహర్, రెండవ స్థానంలో సంగెవేని రవీంద్రలు నిలిచారు. మిగతా విజయం సాధించిన సభ్యుల్లో అల్లం నాగేశ్వరరావు, బడుగు విశ్వనాథ్, డా॥దంతాల పురుషోత్తం, ద్యావరిశెట్టి గంగాధర్, గంజి గోవర్ధన్, కటుకం గణేశ్, పిట్ల బాలక్రిష్ణ, యెలిగేటి రాజ్‌కుమార్ ఉన్నారు.

అభినయ, జాగృతి ప్యానెల్ నుండి ఎన్నికైన ఆరుగురిలో గాలి మురళీధర్, కస్తూరి హరిప్రసాద్, బొమ్మకంటి కైలాశ్, డా॥గుజ్జేటి గంగాధర్, మచ్చ సుజాత, చిల్వేరి గోవర్ధన్‌లు ఉన్నారు. రాత్రి ఒంటి గంట వరకు ఈ ఓట్ల లెక్కింపు కొనసాగింది.

**పదవుల కెటాయింపు.**

ఎన్నికల అనంతరం తేది: 4.7.2015 నాడు జరిగిన మొదటి కార్యవర్గ సమావేశంలో పదవుల కెటాయింపులు జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, 'సభ్యులంతా కలిసి విబేధాలు లేకుండా మహాసభ ఔన్నత్యం కాపాడేందుకు కృషి చేయాలనీ..' విజ్ఞప్తి చేశారు. తరువాత జరిగిన చర్చల అనంతరం ద్యావరిశెట్టి గంగాధర్‌ను పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులుగా, యెలిగేటి రాజ్‌కుమార్‌ను సంయుక్త కార్యదర్శిగా, వేముల మనోహర్‌ను సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులుగా, అల్లం నాగేశ్వరరావును సంృయుక్త కార్యదర్శిగా, సంగెవేని రవీంద్రను సాహిత్య, క్రీడల శాఖ ఉపాధ్యక్షులుగా, పిట్ల బాలక్రిష్ణను సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

బడుగు విశ్వనాథ్‌ను కోశాధి, కారిగా, కటుకం గణేశ్‌ను ప్రజాసంబంధాల శాఖ అధికారిగా ఎన్నుకున్నారు. రాజ్యాంగంలో సూచించిన విధంగా, ఆనవాయితీ గా కొనసాగుతున్న సాంప్రదాయం ప్రకారం ఇద్దరు కో-ఆప్ట్ సభ్యుల్ని నియమించాల్సి ఉండగా అందులో బోగ సదానంద్‌ను మాత్ర మే నియమించారు. రెండవ కో-ఆప్ట్ సభ్యున్ని వచ్చే నెల సమావేశంలో నియమిస్తామనీ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ హామీ ఇచ్చారు.

**అధికారం చేపట్టిన ధర్మకర్తల మండలి**

నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలతో పాటు ముందునుండి కార్యాలయంలో ధర్మకర్తగా కొనసాగుతున్న మార్గం రాజ్‌పాల్‌తో సహా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షుల సంయుక్త సమావేశాన్ని తేది: 14.7.2015 నాడు మహాసభ కార్యాలయంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన పోతు రాజారాం, రాజ్‌గిరి అశోక్ లు చైర్మెన్ పదవి కోసం పోటీ పడ్డారు. అయితే సభ్యులు సంఖ్యాబలం ఆధారంగా పోతు రాజారాం ను చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. అట్లాగే అనుమల్ల రమేశ్, మార్గం రాజ్‌పాల్ కార్య దర్శి పదవి కోసం పోటీ పడగా అనుమల్ల రమేశ్ విజయం సాధించారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు మర్రి జనార్ధన్, నీల నాగేశ్వర్‌రావు, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ధ్యావరిశెట్టి గంగాధర్ పాల్గొన్నారు.

**కో-ఆప్ట్ సభ్యుల ఎంపిక.**

తేది 17.07.2015న జరిగిన రెండవ కార్యవర్గ సమావేశంలో వాసాల గంగాధర్ గారిని కో-ఆప్ట్ సభ్యులుగా ఎంపిక చేశారు.

❀❀❀

# తూర్పు పవనం

- గొండ్యాల రమేశ్
సెల్: 099874 52866

సాహితీ దర్పణం

వాళ్ళ రూపం ఎలా ఉంటుందో చూడనే లేదు
కానీ...,
మబ్బుల చాటు చంద్రుడిలా కనబడుతుంటారు
చిన్ననాటి స్నేహితులు కారు
దగ్గరి బంధువులైనా కారు
హృదయం మాత్రం ఎందుకో
తొంగి తొంగి వాళ్ళనే వెతుకులాడుతుంది

ఒక్కసారి కరచాలనం చేస్తే చాలు
ఎప్పటికీ విడిపోమనే నమ్మకం కలుగుతుంది
మది పులకించి ఆత్మీయంగా ఆలింగనం చేస్తే
భూమిని పరుచుకొని ప్రవహించినట్టు
భావానుభూతులు కలగలిసి పోతాయి...

మళ్ళీ మళ్ళీ కలవాలని నా చూపులు
దారుల్ని వెతుకుతుంటే
ఫిరంగులై ఎగిసి పడుతున్న వెలుగుల్లో
నా చూపు ఆకాశం వైపు మళ్ళింది
తళుక్కున ఒక తార నింగికెగిసినట్టై
నా కండ్లల్లో చీకటి అలుముకున్నట్టైంది
కరచాలనం చెయ్యాలని ఆరాటపడుతున్న నాచేయి
స్పర్శ కోల్పోయినట్టైయింది...

చిరుజల్లులకు వికసించిన పువ్వుల వనం
తూర్పు దిక్కులు చూపిస్తుంటే
కంటికి వెలుగు కిరణాలు తాకి
మది కుదుటపడింది...

ఓహెూ..
నింగికెగసేది నేలపై వెన్నెలై కాయడానికా..?
ఇప్పుడు భావం రూపం సారం
అన్నీ నన్ను అలుముకున్నై
ఇక నేను తూర్పు పవనమై పయనించాలి...!

Advt.

❀❀❀

# ధర్మకర్తల మాట

పరప్రాంతంలో ఉన్నప్పటికీ తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల పరిరక్షణ లో అంతర్జాతీయ కీర్తి గడించిన ఆంధ్రమహాసభలో ధర్మకర్తలుగా సేవలందించే అవకా శం మాకు, మా బృందానికి రావడం ఎంతో గౌరవప్రదమైన బాధ్యతగా భావిస్తున్నాం.

దాదాపు తొమ్మిది దశాబ్దాల ఆంధ్రమహాసభ చరిత్రలో ఎందరో మహానుభావులు ధర్మకర్తలుగా తమ ధర్మాన్ని పాటించి సేవలు చేశారు. వారందరికీ హృదయపూర్వక నమస్సుమాంజలులు అర్పిస్తూ మీకొక మనవి చేయాలనుకుంటున్నాం.

ఆంధ్రమహాసభ భవనం పరిస్థితి మీకు తెలియంది కాదు. ఈ అంశంపై గతంలో కూడా ఎన్నో చర్చలు, సమావేశాలు, సర్వసభ్య సమావేశాలు కూడా జరిగాయి. ఈ భవనాన్ని ఆకర్షణీయంగా, అన్ని సౌకర్యాలతో, హంగులతో ఆధునికంగా తీర్చిదిద్దాల్సిన కర్తవ్యాన్ని మేం భుజాన వేసుకున్నాం. మీ ఆదేశాలకు అనుగుణంగా మేం సకల సౌకర్యాలతో ఈ భవనాన్ని తెలుగువారి కీర్తి ఇనుమడించే విధంగా రూపొందిస్తామనీ హామీ ఇస్తున్నాం. దీనికి ఎప్పట్లాగే మీ అందరి సహాయ సహకారాల్ని మేం ఆశిస్తున్నాం.

అయితే, ఒక ప్రాజెక్టును ప్రారంభించాలంటే అందుకు తగ్గ ప్రశాంతమైన వాతావరణం ఉండాలి. మా ధర్మకర్తల మండలి కార్యవర్గ సభ్యులతో, మహిళాశాఖవారితో సమన్వయంగా ఉంటూ ఒక చక్కటి వాతావరణం ఏర్పాటు చేసి నాణ్యమైన కార్యక్రమాలు నిర్వహించడంలో సహకరించడమే కాకుండా మహాసభ పునర్నిర్మాణం కోసం పూర్తిగా ప్రయత్నిస్తామనీ మనవి చేస్తున్నాం.

సంగం ఏక్‌నాథ్ నాయకత్వంలో ఏర్పాటైన చక్కటి కార్యవర్గానికి శుభాకాంక్షలు అందిస్తూ, ఆంధ్రమహాసభకు పునర్వైభవం తెచ్చే ప్రయత్నంలో మనమంతా కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, అందుకు మా తరఫున పూర్తి సహకారం ఉంటుందని ప్రకటిస్తూ...

మరొక్కసారి మీ అందరికీ అభివందనాలతో... సెలవు తీసుకుంటున్నాం.

**పోతు రాజారాం,**
చైర్మెన్

**అనుమల్ల రమేశ్,**
కార్యదర్శి

# ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఎన్నికలు.



ఆంధ్రమహాసభ చరిత్రలో మహిళాశాఖకు మహత్వపూరితమైన ప్రాధాన్యత ఉంది. మహిళాశాఖ అధ్వర్యంలో ఎన్నో చిరస్మరణీయమైన కార్యక్రమాలు జరిగాయి. మహాసభ కీర్తికిరీటంలో మహిళాశాఖ ఒక మణిహారంలా నిలదొక్కుకుంది. అలాంటి మహిళాశాఖ కార్యవర్గానికి 17 ఆగస్ట్, 2015 నాడు ఎన్నికలు నిర్వహించనున్నారు.

అదే రోజు ముందుగా సాయంత్రం 3.00 గంటలకు సర్వసభ్యసమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత మహిళాశాఖ అధ్యక్షపదవికి, కార్యదర్శి పదవికి, ఎనిమిది మంది మహిళా కార్యవర్గ సభ్యుల కోసం ఎన్నికలు నిర్వహిస్తారు.

**ఎన్నికల షెడ్యూలు క్రింద ఉదహరించడమైనది:**

**ఎన్నికలు నామినేషన్‌లు ఆగస్ట్ 10 మరియు 11 తేదీలలో ఉ॥ 11.00 గం.నుండి రాత్రి 8.30 గం.వరకు జారీ చేస్తారు.**

**నామినేషన్‌లను ఆగస్ట్ 11 మరియు 12 తేదీల్లో ఉ॥ 11.00 నుండి రాత్రి 8.30 గం.ల వరకు స్వీకరిస్తారు.**

**యోగ్యమైన నామినేషన్‌ల జాబితాను 13 ఆగస్ట్ నాడు సా॥ 6.30 గం. నుండి 8.30 గం. లోపు నోటీసు బోర్డుపై పెడతారు.**

**నామినేషన్ విత్‌డ్రావల్స్‌ను 13 మరియు 14 ఆగస్ట్ తేదీలలో ఉ॥ 11.00 నుండి రాత్రి 8.30 గ.ల మధ్య స్వీకరిస్తారు.**

**అభ్యర్థుల అంతిమ జాబితాను 15 ఆగస్ట్ నాడు సా॥ 6.30 గంటల తర్వాత నోటీసు బోర్డుపై పెడతారు.**

**తేది 17.8.2015 నాడు పగలు 3.00 గ. నుండి 6.30 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు.**

**అదే రోజు ఓట్ల లెక్కింపు సా॥ 6.30 గంటలకు ప్రారంభించి ఫలితాలు వెల్లడిస్తారు.**

మహిళా సభ్యులంతా ఈ ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలనీ మహిళాశాఖ కార్యదర్శి యత్తం లత ఒక ప్రకటనలో తెలిపారు.

**జరిగిన కార్యక్రమాలు**

**ఎన్నీల ముచ్చట్లు.**

**తేది: 2 జులై, 2015, గురువారం**

**సా॥ 7.00 గం॥**



# ఎన్నీల ముచ్చట్లు.




ఆంధ్రమహాసభలో గురువారం నాడు ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం నుండి ప్రతి నెల పౌర్ణమి నాడు స్థానిక కవులు, రచయితలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

తొలుత మహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్ సభకు స్వాగతం పలికారు. నూతన కార్యవర్గం ఎన్నిక తర్వాత మొదటిసారిగా సాహితీ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షురాలిగా ప్రముఖ రచయిత్రి తురగా జయశ్యామల వ్యవహరించగా, వేదికపై మహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్, నూతన కార్యవర్గ సభ్యులు సంగెవేని రవీంద్ర ఆసీనులయ్యారు.

సభాధ్యక్షురాలు తురగా జయశ్యామల తన తొలిపలుకులు మాట్లాడుతూ, మహాసభ స్థాపించడానికి ప్రధాన కారణం పరాయి రాష్ట్రంలో భాష, సంస్కృతి, కళల వికాసమేననీ, అందులో భాగంగా ఈ ఎన్నీల ముచ్చట్లు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందనీ అన్నారు. తొలుత మాజీ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంతో మంది స్థానిక కవులు తమ కవితలతో సభికుల్ని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా గుండారి శ్రీనివాస్, కట్ట అశోక్, నాగెళ్ళ దేవానంద్, ఏవీ అనంతరాం, గాలి మురళీధర్ తదితరులు చదివిన కవితలు శ్రోతల్ని ఆలోచింపచేశాయి.

ఇందులో కట్టరాజు ఉషన్న, గుర్రం బాలరాజు, సంగెవేని రవీంద్ర తదితరులు కూడా తమ కవితల్ని వినిపించారు. నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలు పోతు రాజారాం, అశోక్ రాజ్‌గిరి, అనుమల్ల రమేశ్ మాట్లాడుతూ, ఈ హయాంలో సాహిత్యానికి పెద్దపీట వేస్తామనీ, కవులను, రచయితలను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామనీ హామీ ఇచ్చారు.

సుదూరప్రాంతాల నుండి కూడా ఎందరో సాహిత్యాభిమానులు విచ్చేసిన ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు నీల నాగేశ్వర్‌రావు, మహాసభ కార్యవర్గ సభ్యులు యెలిగేటి రాజ్‌కుమార్, ద్యావరిశెట్టి గంగాధర్, బడుగు విశ్వనాథ్, పిట్ల బాలకిషన్, కటుకం గణేశ్, కస్తూరి హరిప్రసాద్, గంజి గోవర్ధన్ తదితరులతో పాటు మాజీ అధ్యక్షులు సంకు సుధాకర్ కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సంగెవేని రవీంద్ర వ్యవహరించగా, ద్యావరిశెట్టి గంగాధర్ వందన సమర్పణ గావించారు.



**జరిగిన కార్యక్రమాలు**

**ఎన్నీల ముచ్చట్లు.**

**తేది: 1, అగస్టు 2015, శనివారం**

**సా॥ 7.00 గం॥**



# అబ్దుల్ కలాం స్మృతిలో ఎన్నీల ముచ్చట్లు.



ముంబయి పరిసర ప్రాంతాల తెలుగువారిలో సాహిత్యపిపాసను పెంచే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రమహాసభ వారు ప్రతి పౌర్ణమి నాడు 'ఎన్నీల ముచ్చట్లు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం విదితమే. పౌర్ణమి శుక్రవారం అయినప్పటికీ అందరికీ అనుకూలంగా ఉంటుందని ఈసారి శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్మృతికి అంకితం ఇచ్చారు.

వేదికపై ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్రతో పాటు కరీంనగర్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకులు, పాత్రికేయులు సంకేపల్లి నాగేంద్ర శర్మ ఆసీనులయ్యారు. తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికిన తర్వాత దివంగత అబ్దుల్ కలాం కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా పోతు రాజారాం మాట్లాడుతూ, 'అబ్దుల్ కలాం దేశ యువతలో నూతనోత్తేజం నింపారనీ, అత్యంత నిరుపేద కుటుంబం నుండి వచ్చిన అబ్దుల్ కలాం అత్యున్నత స్థానం అధిరోహించడం వెనక ఆయన చిత్తశుద్ధి, ఆత్మవిశ్వాసం, పట్టుదల ఎంతో ఉందనీ, దేశయువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సాగినప్పుడు దేశభవిష్యత్తు ఎంతో బాగుంటుందనీ..' అన్నారు.


తరువాత ముంబయికి చెందిన ప్రజాగాయకుడు నర్సారెడ్డి, నరేందర్, గొండ్యాల రమేశ్, నాగెళ్ళ దేవానంద్ తదితరులు స్ఫూర్తిదాయక పాటలతో సభలో ఉత్తేజం నింపారు. కరీంనగర్‌కు చెందిన శారద శర్మ మానవ జీవితంలో గురువుల పాత్రను ఉద్బోధిస్తూ పాడిన పాట సభికుల్ని రంజింప చేసింది.

ఈ కార్యక్రమంలో గుర్రం బాలరాజు, ఒ.సుబ్రహ్మణ్యం, కట్టరాజు ఊశన్న, కట్ట అశోక్, చిలుక వినాయక్, యెల్ది సుదర్శన్, గుర్రం సుదర్శన్, నడిమెట్ల యెల్లప్ప, గుండారి శ్రీనివాస్, గాలి మురళీధర్, ఏవీ అనంతరాం, సంగెవేని రవీంద్ర, నాగేంద్రశర్మ తదితరులు తమ కవితల్ని వినిపించారు.

అబ్దుల్ కలాం గొప్పదనాన్ని గురించి ఆంధ్రమహాసభ ట్రస్టీ మర్రి జనార్ధన్, కోశాధికారి బడుగు విశ్వనాథ్ మరియు రాధామోహన్, అన్నపూర్ణ, సుల్గే శ్రీనివాస్, కోడూరి శ్రీనివాస్, తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు గాలి మురళిధర్, గంజి గోవర్ధన్ మరియు వాసాల గంగాధర్ హాజరైనారు.

సాహిత్యవిభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ గావించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.




**ఆదర్శమూర్తికి ఆంధ్రమహాసభ తరపున**

**భారత రత్న, మాజి రాష్ట్రపతి,**

## డా॥ ఎపిజె అబ్దుల్ కలాం

**మహామనీషికి మా అశ్రు నివాళి.**

(రాబోయే దర్పణం సంచిక అబ్దుల్ కలాం స్మృతిలో ప్రత్యేక సంచికగా తీసుకువస్తున్నాం.)



# ఐక్యతే గొప్ప ఆయుధం

– బడుగు విశ్వనాథ్

**ఏ జాతైన ప్రగతిపథంలో పయినించాలంటే, తనదైన ఒక గుర్తింపును తెచ్చుకోవాలంటే ముందు సాధించాల్సింది ఐక్యత. ఒక జాతిలోనైనా, ఒక వర్గంలోనైనా, ఒక సమూహంలోనైనా ఐక్యత ఉన్నప్పుడే అభివృద్ధి చెందడం జరుగుతుంది.**

ఎన్నో తరాల క్రితం ముంబయికి వచ్చిన మన తెలుగువారు ఒకప్పుడు ఎంతో ఐక్యంగా ఉండేవారు. అందుకే ఎన్నో రకాల ప్రాచీన కట్టడాలతో పాటు, సామాజిక రంగంలో, సాహిత్య రంగంలో విజయం సాధించారు. డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్‌తో పాటు మహాత్మ జ్యోతిరావు ఫులే లాంటి ఉద్దండులతో కలిసి సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారు.

దళితులకు మందిరాల్లో ప్రవేశం కల్పించడం, సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో అమరులు కావడం లాంటివెన్నో ఘనకీర్తులు సంపాదించారు. అప్పట్లో తెలుగువారంటే స్థానికుల్లో గౌరవాభిమానాలు మెండుగా ఉండేవి. ఆ ఐక్యత వల్లే మహారాష్ట్ర మొదటి శాసన సభ స్పీకర్ మన తెలుగు వ్యక్తి సయాజీరావు శీలం కాగలిగారు.

ఆయనొక్కరే కాకుండా, మరెందరో తెలుగువారు ఉన్నత స్థానాలకు ఎదిగారు. ప్రముఖ భవన నిర్మాతలుగా ప్రఖ్యాతి పొందారు. సర్, రావ్‌బహద్దూర్ లాంటి బిరుదులు విదేశీపాలకుల నుండి పొంది తెలుగువారి కీర్తిని దిగంతాల వరకు వ్యాపింపచేశారు. పలు సంఘాలు స్థాపించారు. సంఘాల కోసం సొంత స్థలాలు సేకరించారు.

తెలుగు నేలకు చెందిన రాజకీయ నాయకులతో పాటు మహారాష్ట్ర నాయకుల దృష్టిలో కూడా ఉన్నతంగా నిలిచారు. తెలుగువారంటే కష్టజీవులనీ, ఉదార హృదయులనీ, సంస్కారవంతులనీ, శాంతిప్రియులని పేరు సంపాదించు కున్నారు. ఎన్నో పత్రికలు నిర్వహించారు.

కానీ, ప్రస్తుతం ముంబయిలో కానీ, మహారాష్ట్రలో కానీ తెలుగువారు తమ ఐక్యతకు తిలోదకాలు ఇచ్చి పరస్పర ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోతూ తెలుగువారి మనుగడకు, ఉనికికి ప్రమాదం తెస్తున్నారు. ఏ సంఘాల్లో చూసినా, ఏ సంస్థల్లో చూసినా పదవుల కోసం, ప్రచారం కోసమో పరస్పర వాదులాటలు తప్ప విశాల భావజాలం కొరవడుతోంది.

చిన్న చిన్న అంశాలనే భూతద్దంలో చూస్తూ, చూపిస్తూ కూపస్థ మండూకంలా ప్రవర్తిస్తున్నారు. దాదాపు కోటి మంది తెలుగు మూలాలు కలిగిఉన్న మహారాష్ట్రలో ఒక్కడంటే ఒక్కడు జననాయకుడు లేకపోవడం తెలుగువారు చేసుకున్న దురదృష్టం.

ఒకప్పుడు దగద్ధాయంగా వెలిగిపోయిన తెలుగుజాతి నేడు మబ్బుల చాటున మసకబారుతోంది. పాతతరం ప్రముఖులు సంఘాల వివాదాల్లో మునిగి ఉంటే, కొత్తతరం యువకులు సంఘాల పట్ల విముఖత చూపిస్తున్నారు. ఈ రకంగా చూస్తే మరో తరం వరకు ముంబయిలో కానీ, మహారాష్ట్రలో కానీ తెలుగువారి మనుగడ ఉండడం అసాధ్యం.

ఎక్కడ ఉన్న అక్కడి సాహితీ సాంప్రదాయాల్లో మిళితం కావడం తెలుగువారి ప్రత్యేకత. అయితే సొంత ఉనికిని కాపాడుకోవడం కూడా అంతే అనివార్యం. ఒకప్పుడు ఈ అంశం పట్ల అవగాహన ఉండేది. ఇప్పుడు అది కరువైంది. అందుకే తెలుగుతనం, తెలుగుధనం పట్ల ఎవ్వరికీ కూడా అంతగా ఆసక్తి కనిపించడం లేదు. ఇది నిజంగా చింతాజనకం.

ఇప్పటికైన ప్రముఖులనేవారు కళ్ళు తెరవాలి. అల్పవిషయాలను పక్కనబెట్టి ఐక్యత అనివార్యతను గుర్తించాలి. పదవుల పందేరాలను పట్టుకొని క్షీణించేబదులు, సమాజ ప్రయోజనలాకు ఉద్యమించాలి. ఈ మధ్య తెలుగు వారి ఐక్యత గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. అందరిలో కూడా ఒక ఆలోచనాస్రవంతి ఆరంభమైంది. ఇది కొంచంలో కొంచం శుభసూచకమే అయినా ఇంకా ఎంతో పాటు పడాల్సి ఉంటుంది.

మనం కలిసుంటే మన సమాజం బాగుంటుంది. మన సమాజం బాగుంటే మన కళలు, భాష, సంస్కృతి బాగుంటాయి. ఇవన్నీ బాగుంటేనే మన ఉనికి గౌరవప్రదంగా కొనసాగుతుంది. ఈ నిజాన్ని గ్రహించి ఇప్పుడైనా తెలుగువారు తమలో ఐక్యతాభావాన్ని పెంచుకోవాలనీ మనసారా కోరుతున్నాను.

అర్థం చేసుకొనే భార్య దొరికితే అడుక్కునేవాడు
కూడా హాయిగా జీవిస్తాడు...
అహంకారి భార్య దొరికితే అంబానీ అయిన
సన్యాసంలో కలవాల్సిందే....

## సైనిక వందనం

- నాగెళ్ళ దేవానంద్.
సెల్: 098202 77219

ఎవరు ఎవరికి పెట్టాలి
గౌరవ వందనం...
మందిని ముంచి.. మానవత్వాన్ని తుంచి
నీచ నికృష్టపనులు చేసి
ఆఖరికి ఆలి శీలానికి కూడా వెలకట్టి
అందలమెక్కిన వాడికా...?
కులంతో కుమ్ములాడుతూ
మతంతో మారణ హోమం సృష్టించే
నకిలీ నాయకులకా...?

రాత్రనకా పగలనకా
ఎముకలు కొరికే చలిలో
అమ్మ ఆలి అనుబంధాలకు దూరంగా
నీ కోసం నీ రక్షణ కోసం
క్షణక్షణం నీ బాగుకోరుకునే
ఆ వీరుడు... అతనికా...?

మీ అక్రమాల ఆటలు సాగుతున్నాయంటే
మీ చీకటి వ్యాపారాలు నడుస్తున్నాయంటే
మీ ఓట్లు నోట్లు అధికారం ఆర్భాటం జోరుమీదుంటే
అందుకు సరిహద్దుల్లో చలి చీకట్లో
ఆ వీరులు చేస్తున్న త్యాగఫలమే...

మీరేదో తెలిసినా.. మీ దోపిడీలు కొనసాగినా
రాబందులకు బంధువలని ఎరిగినా
ప్రజాస్వామ్య పరిరక్షణకే ప్రాణాలిస్తూ
పనికిరాని మీకు చేస్తున్నారు మీకు వందనం..

కానీ,
నిజానికి అర్హులు ఎవరు..
సైనిక వందనానికి.. సగర్వ సన్మానానికి
యోగ్యులెవరు...
మీరా..? వారా..??!!

❀❀❀

సాహితీ దర్పణం

## ఆశ

- హిమాగ్ని
సెల్: 09860709745

గ్రీష్మం హరించిన పచ్చదనాన్ని
వసంతం తిరిగి ప్రసాదిస్తుంది
వేసవి పిండుకున్న జలాన్ని
శీతల మేఘాలు తిరిగిస్తాయి...

చినుకు చుంబిస్తే
మోడైనా చిగురిస్తుంది
బండరాయైనా కరుగుతుంది
దేహగాయాలను
లేపనాలు మాన్పుతాయి...

మనసు గాయాలనైనా
మధుర జ్ఞాపకాలు
మాన్పుతాయి
మంచి మిత్రుల ఓదార్పులు
వేదనార్తులను జోకొడుతాయి
మనిషిలోని 'మంచి'తనం
'మనిషితనం' చిరకాలం
నిలుస్తాయి...
ఆశకు చావు లేదు
నిరాశకు బ్రతుకు లేదు...

గాయపడిన నేస్తమా...!
నేనున్నాను నీకండగా...!!

❀❀❀

## స్ఫూర్తి

" అపజయాల్ని
మోయకపోతే
విజయాల జెండా
ఎత్తలేం...
అవమానాలతో
ఆలింగనం చేయకుండా
సన్మానాల పతాకాన్ని
ఎగరెయ్యలేం...!!

- కట్టరాజు ఊషన్న
సెల్: 09594351660

# సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయతే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***

మహాసభ ముఖపత్రిక దర్పణంను ప్రతినెలా మీకు రెగ్యులర్‌గా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సమాచారంతో పాటు విలువైన సాహిత్యాన్ని అందించే విధంగా దాన్ని తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇది చాలా ఖరీదైన వ్యవహారం గనక, మీరు, మీ పరిచయస్తులు దర్పణం కోసం ప్రకటనలు ఇవ్వాలనీ మనవి చేస్తున్నాం.

దీంతో మీకు తగిన గుర్తింపు లభించడమై కాకుండా, మహాసభకు మీ వంతు సేవలందించిన వారవుతారు. అంతేగాక, ప్రకటనల్ని ఇప్పించిన వారికి దర్పణంలో రాతపూర్వకంగా కృతజ్ఞతలు కూడా తెలుపుతామని మనవి చేస్తున్నాం.



## క్లిక్

**మన ఆంధ్రమహాసభలో ఎందరో ఉన్నతాధికారులు, మేధావులు, రాజకీయ నాయకులు సభ్యులుగా ఉండడం మనకెంతో గర్వకారణం. అంతేగాక, సృజనశీలురైన కవులు, రచయితలు, కళాకారులు కూడా ఉన్నారు. ఒక్కసారి ఈ క్రింది ఫోటోలు చూడండి...!**

**మన మహాసభలో అద్భుతమైన ఫోటోగ్రాఫర్స్ కూడా ఉన్నారు. అందులో పిట్ల రాము ఒకరు. తన కెమెరా కన్నుతో సున్నితమైన ఈ ఫోటోలను ఎంతగొప్పగా క్లిక్‌మనిపించాడో చూడండి.. చూసి ఆనందించండి..!!**










**జరగబోయే కార్యక్రమాలు**

**స్వాతంత్ర్య దినోత్సవం**

**తేది: 15 ఆగస్టు, 2015, శనివారం**

**ఉ॥ 10.00 గం॥**



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎందరో అమరుల త్యాగఫలమైన దేశస్వాతంత్ర్య 68వ దినోత్సవ వేడుక సందర్భంగా ఆంధ్రమహాసభలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**68వ స్వాతంత్ర్య దినోత్సవ పతాకావిష్కరణ**

స్థానిక కళల ప్రతిభను ప్రోత్సహిస్తు (లోకల్ టాలెంట్ షో), గురు శ్రీరామచంద్ర మూర్తి గారి శిష్య బృంధంచే
**సాంస్కృతిక కార్యక్రమములు**

పదవ, పన్నెండవ తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు
బహుమతులతో పాటు సన్మాన కార్యక్రమం

**SSC & HSC లో ఉత్తీర్ణులైన ఉత్తమ విద్యార్థులకు సన్మానం - 2015**

ముఖ్యఅతిది: **డా॥ సీజీఎస్ వెంకటరమణ,** (IAS)
ఈ కార్యక్రమాలకు మీరంతా భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేసి దేశభక్తిని చాటుకోవాలని కోరుతున్నాం.

**మహాసభ తరపున జునియర్ కాలెజ్ నుండి పి.జి కోర్స్ వరకు చదువే**

**పేద విద్యార్థులకు ఉన్నత విద్యకై ఆర్థిక సహాయం అందజేయబడును**

**దరకాస్తు ఫారం గురించి మహాసభ కార్యలయంలో సంప్రదించండి**

**విద్యార్థులకు సూచన:**

- పదవ తరగతిలో 75 శాతం పై మార్కులు సాధించిన విద్యార్థులు, అట్లాగే పన్నెండవ తరగతిలో 70 శాతం పై మార్కులు సాధించిన విద్యార్థులు ఆగస్ట్ 9వ లోపు తమ మార్కు షీట్లను మహాసభ కార్యలయములో సమర్పించాలి.
- పారితోషకాలకు, ఆర్థిక సహాయంకు అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసే హక్కు మహాసభ వారికే ఉంటుంది. ఈ విషయంలో ఎలాంటి వాదోపవాదాలకు ఆస్కారం ఉండదు. ఎంపిక చేసిన విద్యార్థులకు మహాసభ నుండి సందేశం అందుతుంది. వారంతా 15 ఆగష్ట్ నాడు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని తమ బహుమతుల్ని, పారితోషకాలను అందుకోవాల్సి ఉంటుంది.

**FELICITATION TO SSC & HSC MERITORIOUS STUDENTS - 2015**

**on Saturday 15th August 2015 at 10.00 am**

**Students secured 75% above in S.S.C. and 70% and above in H.S.C. are requested to submit a copy of their mark sheet on or before 9th August 2015**

**The Bombay Andhra Mahasabha & Gymkhana is here by announcing Financial Aid to the Students Studying from Junior College to PG Courses**

**FINANCIAL AID FOR POOR & NEEDY STUDENTS**

**For more details contact BAMS Office**

# అమరగాయకుడికి
# అశ్రు నివాళి



**ప్రతిభ ఒక్కటే మనిషిని నిలబెట్టలేదు. పట్టుదల, చిత్తశుద్ధి, ప్రతిభ ఉన్నప్పటికీ ఈ లోకంలో నిలదొక్కుకోవాలంటే ఏటికి ఎదురీదాల్సి ఉంటుంది. తనను తాను రుజువు చేసుకునేందుకు చెమటలు కక్కాల్సి ఉంటుంది. కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాల్సి ఉంటుంది. ఇవన్నీ చేసినప్పుడే ప్రతిభతో పాటు వ్యక్తిత్వాన్ని కూడా జనం గుర్తుపడతారు.**

అమర గాయకుడు **వి.రామకృష్ణ** ఇవన్నీ చేశాడు. పోరాడాడు. పోర్లాడాడు. తన ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు అగ్ని పరీక్షలు ఎదుర్కొన్నాడు. దాదాపు అయిదు వేల పాటలు పాడి తెలుగు శ్రోతల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకొని జూన్ 16, 2015 నాడు మనందర్నీ వదిలి ఎన్నటికీ తిరిగిరాని దూరతీరాలకు తరలిపోయాడు.

విస్సంరాజు రంగసాయి, రత్నం దంపతులకు ఆగష్ట్ 20, 1947 నాడు జన్మించిన రామకృష్ణకు సంగీతమంటే చిన్నప్పట్నుండే ఎంతో ఇష్టం. ప్రఖ్యాత గాయని పి.సుశీల... రామకృష్ణకు స్వయాన పినతల్లి అవుతుంది.

బీయస్సీ వరకు చదివిన రామకృష్ణకు బాల్యం నుంచే ఘంటశాల పాటలంటే ఎంతో ఇష్టం. పిన్ని సుశీలగారిని చూస్తూ పెరిగిన రామకృష్ణ పాడడాన్నే వృత్తిగా స్వీకరించాలనుకున్నాడు. తనకు తెలియకుండానే ఆయన గొంతు ఘంటశాలను అనుకరించినట్టుగా ఉండేది.


మొదట్లో ఆల్ ఇండియా రేడియోలో లలిత సంగీతం పాడేవారు. దాంతో ఆయనకు అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో ఎందరో అభిమానులు ఏర్పడ్డారు. ఆ అభిమానుల్లో ఘంటశాల కూడా ఒకరు. సాధారణంగా ఒకే వృత్తిలో ఉన్నవారు పరస్పరం ప్రోత్సహించుకోవడం అంతగా కనిపించదు. కానీ, ఘంటశాల ఆయనను పుత్రవాత్సల్యంతో చూసేవారు.

సినీరంగంలో రామకృష్ణ మొదటిసారిగా విచిత్రబంధం సినిమా కోసం **'వయసే ఒక పూల తోట..'** అనే పాటతో రంగప్రవేశం చేశారు. ఆ పాట అప్పట్లో కుర్రకారును ఉర్రూతలూగించింది. ఆయన గొంతులో ఘంటశాల జీర కనిపించడంతో 'కుర్రాడికి మంచి భవిష్యత్తు ఉందని..' ఆనాడే సినీరంగ ప్రముఖులు అంచనాకు వచ్చేశారు. 1970 నుండి 1980 వరకు రామకృష్ణ కెరీర్ ఉన్నతస్థాయిలో కొనసాగింది.

అలనాటి ప్రముఖ నాయకులైన ఎన్టీయార్, నాగేశ్వరరావు, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజులతో పాటు పెద్దపెద్ద కథానాయకులందరికీ తన గొంతునిచ్చారు. శ్రోతల్ని అలరించారు. అనారోగ్యమూలంగా ఘంటశాలగారు తాను పాడాల్సిన పాటల్ని కూడా రామకృష్ణతో పాడించేవారు. తనకు సమానంగా గౌరవవేతనాన్ని ఇవ్వాలనీ నిర్మాతలను కోరేవారు.

తాతా మనవడు చిత్రానికి గాను రామకృష్ణ పాడిన **'అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం..'** అన్న పాట విన్నవారెవ్వరూ కూడా ఇది ఘంటశాల పాడలేదంటే నమ్మేవారు కాదు. 1973లో వచ్చిన అందాల రాముడు చిత్రంలో రామకృష్ణ పాడిన, **'ఎదగడానికెందుకురా తొందర...', 'కురిసే వెన్నెల్లో మెరిసే గోదారిలా..', 'మము బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ...', 'సమూహ భోజనమ్ము... సంతోషమైన విందు...', 'రాముడేమన్నడోయ్.. సీతారాముడేమన్నడోయ్..'** అనే పాటల్ని ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదు.

భక్త తుకారం సినిమా విజయానికి అందులోని పాటలు ఎంతో పాత్ర పోషించాయి. అందులో రామకృష్ణ పాడిన 'మనసున నీవే.. నీవే ఆది దైవము...', 'పాండురంగ నామం.. పరమపుణ్యధామం..', 'పిలుపు వినగ లేవా..', 'శ్యామసుందరా.. ప్రేమ మందిరా..' అనే పాటలు నేటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మార్మోగుతునే ఉన్నాయి.



అంతేగాక, **'శారదా.. నన్ను చేరగా.. ఏమిటమ్మా సిగ్గు...'**, **'కృష్ణవేణి.. తెలుగింటి విరిబోణి..'**, **'తెలుగు వీర లేవరా.. దీక్షబూని సాగరా...'**, **'కొత్తగా పెళ్ళైన కుర్రవానికి పట్టపగలే తొందర.. పండగుంది ముందర...'**, **'వీణలేని తీగను.. నువ్వులేని బతుకును..'**, **'వీణలోనా.. తీగలోనా.. ఎక్కడుంది రాగము..'**, / **'చందమామా రావే.. జాబిల్లి రావే...'**, / **'ఏదో ఏదో అన్నది ఈ మసక వెలుతురు... గూటిపడవలో విన్నది కొత్త పెళ్ళి కూతురు...'**, / **'శివ శివ శంకరా.. భక్తవ శంకర..'** / **'మనసులేని దేవుడు మనిషికెందుకు మనసిచ్చాడు..'**, / **'ఇంతే ఈ జీవితము..చివరకు అంతా శూన్యము...'**, / **'నా జీవన సంధ్యాసమయంలో ఒక దేవత ఉదయించింది..'**, లాంటి అత్యద్భుతమైన పాటలెన్నో పాడి తెలుగు శ్రోతల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

ఘంటశాల మరణం తర్వాత రామకృష్ణ ప్రభవ కాస్త సన్నగిల్లింది. ప్రతిభ ఎంతో ఉన్నా పరిస్థితులు సహకరించలేదు. పరిశ్రమలో గుత్తాధిపత్యం కలిగిన కొందరు పెద్దస్థాయి గాయకులు రామకృష్ణను ఒత్తేశారు. క్రమక్రమంగా సినీరంగానికి దూరమవుతూ వచ్చిన రామకృష్ణ భక్తిపాటలకు అంకితమయ్యారు. భక్తిపాటలంటేనే రామకృష్ణ అనే స్థాయికి ఎదిగారు.

కొన్ని టీవీ సీరియల్లో కూడా నటించారు. దేశవిదేశాల్లో కచేరీలు ఇచ్చారు. వాషిలోని తెలుగు కళా సమితివారు కూడా రామకృష్ణ బృందం వారిచే కచేరీ ఏర్పాటు చేశారు. బహుశ.. ముంబైలో అదే ఆయన చివరి ప్రదర్శన కావొచ్చు.

1977లో జ్యోతి ఖన్నా అనే ఆల్ ఇండియా రేడియోలోని సహోద్యోగిని పెళ్ళి చేసుకున్న రామకృష్ణకు ఇద్దరు పిల్లలు. కొడుకు **సాయికిరణ్** 'నువ్వే కావాలి..'లో సహనాయకుడి పాత్రను పోషించడమే కాకుండా.. **'అనగనగా ఆకాశం ఉంది.. ఆకాశంలో మేఘం ఉంది..'** అనే హుషారైన పాట కూడా పాడారు. ప్రస్తుతం పరిశ్రమలో నటుడిగా, గాయకుడిగా కొనసాగుతున్నాడు. సినీరంగ రాజకీయాల వల్ల ఒక అద్భుతమైన గాయకుడు అందులో ఇమడలేకపోయాడు.

గత పది నెలలుగా క్యాన్సర్ బాధపడుతున్న రామకృష్ణ చివరకు జులై 16 నాడు తుది శ్వాస వదిలారు. ఆయనకు ఆంధ్రమహాసభ తరఫున **భావపూర్ణ అశ్రునివాళి...!!**



# సంగీత స్వరసామ్రాట్టు ఎమ్మెస్ విశ్వనాథన్ ఇక లేరు.

**ఎమ్మెస్ విశ్వనాథన్** అంటే మనకు వెంటనే గుర్తుకు వచ్చే పాట 'దేవదాస్' చిత్రంలోని 'జగమే మాయ.. బతుకే మాయ..' అనేది. ఈ పాట ఇప్పటికీ జనం గుండెల్లో నానుతుందంటే దానికి ఎమ్మెస్వీ అందించిన బాణీ మాత్రమే. అదొక చిరస్మరణీయ పాటగా మిగిలిపోయిందంటే అది ఎమ్మెస్వీ ఘనతే.. దక్షిణ భారతానికి చెందిన ఎమ్మెస్వీ కి సంగీత ప్రపంచంలో ఎనలేని పేరు ప్రఖ్యాతులున్నాయి. నేటి ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా, ఏఆర్ రెహమాన్ లతో పాటు ప్రతి ఒక్కరు ఎమ్మెస్వీతో ప్రభావితం చెందిన వారే.

దాదాపు 60 తెలుగు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించిన ఎమ్మెస్ విశ్వనాథన్ జూన్ 24, 1928 నాడు జన్మించారు. తమిళం, మలయాళం, తెలుగు, కన్నడం, హిందీ తదితర భాషల్లో దాదాపు 1200 సినిమాలకు బాణీలు అందించారు. ఆయన మరణం భారత సంగీత సామ్రాజ్యానికి తీరని లోటు. ఆయన మృతికి ఆంధ్రమహాసభ తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాం.

# మీకు తెలుసు కదా..!

**మ**హాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

## మీ భక్తి ప్రవృత్తుల కోసం..



**మ**హాసభ ప్రాంగంణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

## మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

## మీ విజ్ఞానం కోసం..



**పుస్తకం హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

## మీ సంస్కృతి కోసం..



**క**ళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది

**మీకు తెలుసు కదా...!!**

# పెట్టేపెట్టి....

- ఏ.వి. అనంతరామ్,
సెల్ నం: 098211 06155

కోతి కోతి విద్యల
పోరంబోకుడను...
కోతి కోతి
దండంబులకర్హుడను...
తోకేడనో వదిలినాను
బుద్ధి బుర్ర నుండి జారి
బేసు యందు జేరి
నాలుకింత జేసుకుంటు
తయ్యి తక్కలాడుకుంటూ
మతమత్తుల.... కుల కుళ్ళుల
నాల్కె బెట్టి .... పెట్టి పెట్టి
అన్ని బెట్టి .... వాణ్ణి బెట్టి
వీణ్ణి బెట్టి .... పెట్టి పెట్టి
పట్టి పెట్టి .... నాల్కలన్నీ మడతపెట్టి
మనిషినై .... దేవుడినై
ఆడుతున్న .... లింగమయ్యా...
పాడుతున్న .... అనంతయ్యా...!

❀❀❀




# ర్యాగోల

- గాలి మురళీధర్
సెల్ నం: 099678 29399

తరాల ముందు
ఏ తాతల చేతిలోని కళలో
కులాల కుంపట్లై రగులుతున్నాయి...

బతుకు బండికి బాసటగా
నిలిచిన వృత్తులు
నేటి తరానికి వెలుగని
కొవ్వొత్తులై మిగులుతున్నాయి...

కులాల వడగళ్ళు
ఉపాధి జల్లెడ నుండి జారిపోతున్నా
దోసిళ్ళలో దోచుకొని గద్దెక్కే పన్నాగంలో
గారడీలు చేస్తున్నరు...

కులమేదైనా ఆకలి పేగులు
అరవక మానవు...
మతమేదైనా మూరెడు జాగాను
మూటగట్టి తేలేదు...
దరిద్రాన్ని దాటేందుకు
పనికిరాని ప్రణాళికలు....

కులాల కుళ్ళు కంపను
పెకిలించేందుకు
ప్రతి మనిషి ర్యాగోలగా మారాలి...
విరిగిన బతుకు బండ్లకు
ఉపకారిగా నిలవాలి...
కులాభిమాన నీడల్లో పెరిగే
కులతత్వాన్ని ఆపాలి...!!

❀❀❀



సందర్భం

# పుష్కరాలు - 2015

**ప్రాణకోటికి నీరే ఆధారం. నీరు లేకుండా జీవం ఉండదు. అమృతం అంటూ ఎక్కడో లేదు. నీరే అమృతతుల్యం. ఆనాడు దేవదానవులు సముద్రమంథనం చేసినప్పుడు అమృతం పుట్టి ఉండక పోవచ్చు. ఉప్పు సముద్రంలో మంచినీరే పుట్టి ఉండొచ్చు. దానికే అమృతం అని పేరు పెట్టుకున్నారేమో..**

మన దేశంలో ప్రకృతిని పూజించడం, ఆరాధించడం, ఆ పూజలు.. ఆరాధనలనే ఉత్సవంగా చేసుకోవడం, ఆ ఉత్సవాలకే పండుగలని పేరు పెట్టుకోవడం ఏనాడో జరిగిపోయింది. ప్రకృతిలో నదులు కూడా ఒక భాగమే. నదుల వల్లనే మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మానవ సంస్కృతి పెంపొందింది. ఆది మానవుడు నదులనే నమ్ముకొని జీవితాన్ని సాగించాడు. నదులకు దైవత్వాన్ని ఆపాదించి పూజించే పండుగల్లో 'పుష్కరాలు..' ప్రధానమైనవి.

**పుష్కరాలంటే ఏమిటి..?**

'పుష్కర' అనేది సంస్కృత పదం. పుష్ అంటే పుష్టి అని కర అంటే చేసేవాడని అర్థం. నదుల్ని ఆధ్యాత్మికంగా పుష్టికరంగా చేసే వాడు 'పుష్కరుడు..' అని అర్థం అని చెబుతారు. పుష్కర అంటే కలువ, పవిత్రజలం, హంస, ఖడ్గం, ఆకాశం, సరస్సు అనే అర్థాలు కూడా ఉన్నాయి. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రంలో పుష్కర అనే పద ప్రయోగం కనిపిస్తుంది. అందులో మహావిష్ణువును పుష్కరాక్ష అని సంభోదించారు. అంటే కలువ కన్నుల వాడా అని అర్థం. ప్రపంచానికి పౌష్టికతను ఇచ్చేవాడు... విశ్వాన్ని ఆధ్యాత్మికంగా పరిపూర్ణం చేసేవాడు, పవిత్రజలాల్లో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్నవాడు అని మహావిష్ణువును కీర్తించారు. తిరుమల క్షేత్రంలో శ్రీవరహాస్వామి మందిర సమీపంలో ఉన్న కొలనును స్వామివారి పుష్కరిణి అని అంటారు.

జ్యోతిషశాస్త్రంలో, పెళ్లి ముహూర్తాలలో కూడా పుష్కర ప్రస్తావన ఉంటుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నగరానికి 17 కిలో మీటర్ల దూరంలో పుష్కరక్షేత్ర అనే ధార్మిక క్షేత్రం కూడా ఉంది. ఈ క్షేత్రాన్ని బ్రహ్మదేవుడు ఏర్పాటు చేశారని చెబుతారు. వైదిక సాంప్రదాయంలో పుష్కరం అంటే పన్నెండు సంవత్సరాలు అని అర్థం.

**పుష్కరుడంటే ఎవరు?**

నదులన్నింటికి అధిష్ఠాన దేవుడైన వరుణుడి కుమారుడే పుష్కరుడు అని చెబుతారు. నదీ జలాల్లోని పవిత్రతను కాపాడే ఉద్దేశ్యంతో ఒకసారి పుష్కరుడు తపస్సు చేసి బ్రహ్మదేవుడ్ని వరమడిగాడు. శ్రీమహావిష్ణు పాదాల నుండి ప్రవహించి బ్రహ్మకమండలం చేరిన పవిత్ర జలంలో తాను నివసించేలా వరమిమ్మని పుష్కరుడు బ్రహ్మను వరం అడిగాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని ప్రసాదించాడు.

ఆ తర్వాత పుష్కరుడు మహాశివుడిని గురించి ఘోరతపస్సు చేసి జలతత్వ సిద్ధిని వరంగా పొందాడు. శివ, విష్ణువుల వరాల వల్ల పుష్కరుడు సమస్త తీర్థాలకు అధిపతిగా






మారి **'తీర్థపాలకుడి'**గా పేరుపొందాడు.

పుష్కరుడిలాగే దేవతల గురువైన బృహస్పతి కూడా బ్రహ్మదేవుడి గురించి తపస్సు చేశాడు. పుష్కరుడి నిస్వార్థ పూరిత మరియు త్యాగశీలతను గమనించిన బృహస్పతి 'పుష్కరుడు శాశ్వతంగా తన వెంటే ఉండాలని..' బ్రహ్మను వరం అడిగాడు. కానీ దానికి పుష్కరుడు సమ్మతించకపోవడంతో బ్రహ్మదేవుడు రాశుల వారిగా పుష్కరుడు బృహస్పతితో కలిసి ఉండే విధంగా ఏర్పాటు చేశాడు.

ఒక్కొక్క రాశిలో బృహస్పతి ప్రవేశించినప్పుడు ఒక్కొక్క నదికి పుష్కరాలు జరుపుతారు. **బృహస్పతి మేషరాశిలో ప్రవేశించినప్పుడు గంగానదికి, వృషభరాశిలో ప్రవేశించినప్పుడు నర్మదానదికి, మిథున రాశిలో ప్రవేశించినప్పుడు సరస్వతి నదికి, కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు యమునానదికి, సింహరాశిలో ప్రవేశించినప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ప్రవేశించినప్పుడు కృష్ణానదికి, తులారాశిలో ప్రవేశించినప్పుడు కావేరి నదికి, వృశ్చికరాశిలో ప్రవేశించినప్పుడు భీమరథీనదికి, ధనూరాశిలో ప్రవేశించినప్పుడు పుష్కరవాహిని (తపతి) నదికి, మకర రాశిలో ప్రవేశించినప్పుడు తుంగభద్ర నదికి, కుంభరాశిలో ప్రవేశించినప్పుడు సింధూనదికి, మీనరాశిలో ప్రవేశించినప్పుడు**




**ప్రణీతా (పరిణీత, ప్రాణహిత) నదికి పుష్కరాలు వస్తాయి.** ఈ పన్నెండు నదుల్ని **పుష్కర నదులు** అంటారు.

ఈ కారణంగా 12 సంవత్సరాలకు ఒకసారి 12 రోజుల పాటు ఈ ఉత్సవాల్ని జరుపుకుంటారు. అందుకే 12 సంవత్సరాల సమయాన్ని **'ఒక పుష్కరకాలం'** అంటారు.

నిజానికి స్నానాలన్నింటిలో నదీస్నానమే ఉత్తమమైనదంటారు.

శ్లో॥ **ఉత్తమంచ నదీస్నానం**
**మధ్యమంచ తటాకతే**
**అధమం కూప స్నానంచ**
**భాండ స్నానేన కింఫలమ్..॥**

నదీ స్నానం ఉత్తమమైనదనీ, చెరువులో స్నానం మధ్యమమైనదనీ, బావిలో స్నానం అధమమైనదనీ, తొట్టిలో స్నానం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని దీని భావం.

నీరు నదీ రూపంలో ఉన్నప్పుడు ఆ ప్రవాహాన్ని మాతృమూర్తిగా భావించే సాంప్రదాయం మనది. అలాంటి నదికి పుష్కరాలు వచ్చాయంటే ఆ 12 రోజులు 12 పండగలతో సమానమనే చెప్పుకోవాలి. ఆగమ శాస్త్ర ప్రకారం పుష్కరకాలంలో నదీ స్నానం ఆచరించడం ఎంతో పుణ్యదాయకం. అందుకే పుష్కరస్నానానికి కోట్లాది జనం వస్తారు.

**పుష్కరదానాలు.**

పవిత్రమైన పుష్కర కాలంలో దానాలు చేయడం వల్ల పుణ్యఫలం రెట్టింపు అవుతుంది. పుష్కరశాస్త్రంలో పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ఎలాంటి దానాలు చేయాలో వివరించి ఉంది.

**మొదటి రోజు** భూదానం, ధాన్యదానం, సువర్ణదానం, రజత దానం, అన్నదానం చేయాలి.

**రెండో రోజు** రత్నదానం, గోదానం, వస్త్రదానం, లవణదానం,

**మూడో రోజు** అశ్వదానం, ఫలదానం, గుడ దానం, శాక దానం,

**నాలుగో రోజు** తేనే, నెయ్యి, పాలు, నూనే మధుర పదార్థాలు,



**అయిదోరోజు** ధాన్యం, బండి, ఎద్దులు, నాగలి, దున్నపోతులు, **ఆరవ రోజు** ఔషధాలు, కస్తూరి, కర్పూరం, చందనం, సుగంధ ద్రవ్యాలు, **ఏడవ రోజు** పల్లకి, మంచం, పీట **ఎనిమిదవ రోజు** అల్లం, దుంపలు, పూలదండలు, చందనం, **తొమ్మిదవ రోజు** దుప్పటి, కంబళి, పిండ ప్రదానం **పదవ రోజు** పుస్తకం, సాలగ్రామ, రజిత, **పదకొండవ రోజు** ముత్యాలు **పన్నెండవ రోజు** మేక, నువ్వులు వంటివి దానం చేయాలి.

నర్మదానదిలో ధ్యానం, కురుక్షేత్రలో దానం, కాశీలో మరణం ఎంతో పుణ్యవంతమైనవిగా చెబుతారు. కానీ పుష్కరాల సమయంలో నదీస్నానం వల్ల ఈ మూడు పుణ్యాలు ప్రాప్తిస్తాయనీ ఋగ్వేదం చెబుతోంది. అంతేగాక, పుష్కరస్నానం వల్ల అశ్వమేధయాగం చేసినంత పుణ్యం కలుగుతుందని అంటారు.

బ్రహ్మాండ పురాణం ప్రకారం పుష్కరస్నానం ఆచరించడం వల్ల ఈ జన్మతో పాటు గత జన్మలో చేసిన పాపాలన్నీ ప్రక్షాళితమవుతాయంటారు.

పవిత్రమైన గంగానదిలో 60 వేల సార్లు స్నానం చేసిన ఫలితం పుష్కర గోదావరిలో ఒక్కసారికే లభిస్తుందనీ మన పురాణాలు స్పష్టం చేశాయి.

శ్లో॥ **సింహరాశింగతే స్వర్గే మర్త్యే రసాతలే**
**యానివై సంతి తీర్థాని గౌతమ్యాం తాని సంతిహి..॥**

అర్థం: బృహస్పతి సింహరాశియందున్నప్పుడు, సమస్త లోకములందలి పుణ్యతీర్థములును, గోదావరియందు చేరి యుం డును. అనగా పుణ్యార్థులు ఆ సమయంలో గోదావరిలో స్నానం చేయాలి. ఇంకా ఏ నదిలో చేసినా అంత పుణ్యం లభించదు.

ఇంతటి మహత్తర పుష్కర స్నానాలకు రండి...! ఎందుకు ఇంకా ఆలస్యం..!!

తెలంగాణాలో ఈ పుష్కరాలు బాసర, ధర్మపురి, వేముల వాడ, భద్రాచలం ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రి వద్ద నిర్వహించేం దుకు ఆయా ప్రభుత్వాలు ఘనమైన ఏర్పాట్లు చేశారు.

❀❀❀

# కోరిక

- సంగెవేని రవీంద్ర.
సెల్: 099871 45310

సాహితీ దర్పణం

గుండె లోతుల్లో ఏదో ఎందుకో
తెలియని అగాధమైన ఆందోళన...
హృదయాన్ని ఒడిసిపట్టి
నిర్దయగా పిండేస్తున్న ఆవేదన...
కళ్ళు రోదిస్తే బాగుండేది
మనసు క్షతగాత్రమై
వెక్కి వెక్కి విలపిస్తోంది...
అసంఖ్యాక జనం మధ్య ఉన్నా
అర్థరాత్రి సముద్ర లోతుల్లో
కటిక చీకటి కాట్ల గాయాల
ఏకాకితనంతో బరువెక్కుతున్న ఊపిరి...

కన్నీళ్ళు కరువైన చూపుల్లో
భయంకరమైన బాధ...
బెంగగా ఉంది
కంగారుగా ఉంది
ఏవేవో చితికిపోతున్న వేదన
గొంతెండుక పోతోంది
రక్తనాళాలు చెమట ముద్దలవుతున్నాయి...
ఒక ఆర్తి కావాలి
ఒక ఓదార్పు కావాలి
ఒక స్నేహహస్తం స్పర్శ కావాలి
ఓడిపోతున్న ఘడియలకు
చిర్నవ్వుల మెరుపుల్ని వర్షించే
ఇంద్రధనుస్సు తోడు కావాలి
గాయాల మదికి స్ఫూర్తిపూల
సుగంధాల మొక్కలు అల్లు కోవాలి...

ప్లీజ్...!
కొన్ని నవ్వుల నక్షత్రాల్ని
కొన్ని హితవచన సౌరభాల్ని
కొన్ని ఉత్తేజ సాంగత్యాల్ని అందిస్తారా..?
నాలో మనిషి తనాన్ని నిలపుకోవాలి...!

❀❀❀

# అదృశ్యఆయుధం

- బండారు శేషాద్రి
సెల్ : 077189 93249

వేటాడేందుకు తుపాకులే ఎందుకు
ఉదయం నుండి మరో ఉదయం వరకు
మనమంతా అదృశ్య ఆయుధాలతో
అభినవ హంతకులమే కదా...!

అభివృద్ధి మంత్రంతో
చెరువుల్ని, వృక్షాల్ని
నరికేస్తుంటే...
సెల్ టవర్‌ల రేడియేషన్ ప్రకంపనలతో
బుల్లి పిట్టల హాహాకారాలు...
నేలరాలుతున్న పక్షుల కళేబరాలు
మనిషి సృష్టించే కాలుష్యానికి
అదిరి బెదిరే వలస పక్షులు కూడా
రావడం మానేసిన వైనం...

మన చూర్లలో పిచ్చుకలు
లేకపోతేనేం...
మన నెత్తి మీద
లోహవిహంగాలు విహరిస్తున్నాయిగా...

అడవులు అంతమైతేనేం
ప్రకృతి పారిపోతేనేం
వికృతంగా మనం బతుకుతున్నాం కదా...

భావి తరాలు ఏమైతేనేం
ఎవడు చస్తే మనకేం...
గాలి నీటి కాలుష్యాన్ని
ఇంకా విస్తరిద్దాం..
ఎందాకా అంటే మనం
పేర్చుకున్న చితిలో మనమే
కాలేదాకా...!!

❀❀❀

# కచరావాడు

- కట్ట అశోక్
సెల్:

వాడు..
పేరుకే కచరావాడు
శుభ్రతకు ప్రథమ పౌరుడు

చీపిరికట్టతో సఫాయి తట్టతో
సందులన్ని మెరిపించేవాడు
కులమతాల తేడలేకుండా
కుళ్ళిన చెత్తను ఎత్తేవాడు

పండగ లేదు పబ్బం లేదు
పరిశుభ్రతకై పుట్టెను వాడు
ఒళ్ళంతా తిరస్కారాల గాయాలే
పెద్దమనసుకు ప్రతీక వాడు...

చిన్నా పెద్ద తేడాలేం లేవు
చెత్తనెత్తె చేతులే వాడికి వరం
కుడి ఎడమల తేడాలు కూడా లేవు
చెత్త ఏదైనా శత్రువే వాడికి...

ప్రజలందరికీ ప్రథమ వైద్యుడు
రోగాలు అరికట్టే టీకాలు వాడు
ముక్కు ముడవక వాడవాడనీ
స్వచ్ఛం చేసే సఫాయి వాడు....

వీడే వాడు వాడే వీడు
భూదేవికి ప్రీతిపాత్రుడు
కచరావాడు కానే కాదు
సహనానికి ప్రతిరూపం వాడు...!!

❀❀❀



కథ



# శిక్ష

- ఇంద్ర

**ఆకాశం చిల్లులు పడ్డట్టుగా కుంభపోతగా వాన కురుస్తోంది. నిర్మాణంలో ఉన్న ఆ భవనం చుట్టూ సిమెంట్, ఇసుక, కాంక్రీట్‌లతో పరిసరాలన్నీ చిందర వందరగా ఉన్నాయి. గొడుగులు పట్టుకొని సూపర్‌వైజర్‌లు, ఇంజినీర్లు పనిని పర్యవేక్షిస్తున్నారు.**

'ఒరేయ్.. ఎంత సేపైనా మంచిదే.. ఎంత వానగొట్టిన సరే.. ఇయ్యాల ఈ పరంచ కట్టుడు అయిపోవాలే.. ఇంటికి పోయేది లేదు...' అంటూ మొకద్దాం హెచ్చరిస్తున్నాడు. అతడి మాటలు భాస్కర్‌కు చెడ్డ చిరాకు కలిగించాయి. మొదట్నుండి మొకద్దాం అంటే భాస్కర్‌కు పడదు. ఇంజనీర్ల ముందు, సూపర్‌వైజర్ల ముందు వాడి నక్కవినయాలు చూస్తూంటే ఎలర్జీ అనిపిస్తుంది భాస్కర్‌కు. ఎప్పుడో ఓసారి వచ్చే బిల్డర్ ముందు మొకద్దాం ప్రదర్శించే అతివినయం దూర్తలక్షణంగా కనిపిస్తుంది.

'ఒక్కసారి నువ్వొచ్చి ఈ పరంచా ఎక్కి సూడు.. ఓ దిక్కు వాన. మరోదిక్కు చలి.. ఇవన్ని నీకేం పట్టవు.. పని మాత్రం కావాలంటావు. నోర్మూసుకొని కూసుండు.. చేస్తున్నాం గదా...' అంటూ బిగ్గరగా అరిచాడు పరంచా పైనుండి భాస్కర్.

'ఏందిరో... అవాజ్ ఎక్కువవుతోంది.. బలిసిందా..? రేపట్నుండి పనిమీది నుండి తీసెత్తా సాలె..' మొకద్దాం కూడా కేకలేశాడు. 'నువ్వు తీసేదేంది బొచ్చు.. ఇసొంటి పని ఇంకా ఎక్కడ దొరక్కపోదు.. నేనే రేపట్నుండి మానేస్తా..' విసురుగా జవాబిచ్చాడు భాస్కర్.

దాంతో గతుక్కుమన్నాడు మొకద్దాం. భాస్కర్ మంచి పనిమంతుడు. ఒక్కసారి చెబితే చాలు. అప్పగించిన పనిని ఎంతో నైపుణ్యంగా పూర్తి చేస్తాడు. అందుకే భాస్కర్‌ను వదులుకోవడానికి మొకద్దాం సిద్ధంగా లేడు.

ఇంటర్ చదివేప్పుడు అమ్మాబాపులు ఇద్దరు ఆక్సిడెంట్‌లో చనిపోతే, తనకంటే రెండేండ్లు చిన్నదైన చెల్లెను వెంటపెట్టుకొని చిన్నబాపుతో కలిసి ముంబై చేరుకున్నాడు భాస్కర్. గత నాలుగు సంవత్సరాల నుండి ఈ మొకద్దాం వద్దే పనిచేస్తున్నాడు. చెల్లేమో అక్కడే గుడిసెలో ఉండి బీడీలు చుడు తుంది. చెల్లె కూలీ పని చేయడం భాస్కర్‌కు ఇష్టం లేదు.

చిన్నబాపు గత సంవత్సరమే ముంబైకి శాశ్వతంగా రాజీనామా చేసి ఊర్లోనే స్థిరపడ్డాడు. అప్పట్నుండి సైట్ మీదే గుడిసె వేసుకొని చెల్లెతో కలిసి వండుకొని తింటూ పనిచేస్తున్నాడు భాస్కర్. తనపని తప్ప మరో విషయం పట్టించుకోడు. కానీ ఎక్కడైనా ఎవ్వరికైనా అన్యాయం జరిగితే మాత్రం ఎదిరిస్తాడు.

ఈ విషయంలోనే మొకద్దాంకు భాస్కర్‌కు ఎన్నోసార్లు గొడవలయ్యాయి. ఎన్నోసార్లు మొకద్దాం ఇంజినీరుకు పిర్యాదు

కూడా చేశాడు. చేసిన ప్రతిసారి భాస్కర్ తప్పేమీ లేదని తేలడంతో కూలీల, మేస్త్రీల దృష్టిలో భాస్కర్ అంటే ఒక మంచి అభిప్రాయం ఏర్పడింది.

'మొకద్దాం..! ఎందుకు వాడ్ని రెచ్చగొడుతున్నావ్..! వాన బాగా వస్తుంది కదా..! వాళ్ళను పని చెయ్యనియ్యి..' అన్నాడు సూపర్‌వైజర్.

'వాడు సూడు సారు.. ఎంత తిక్కగా మాట్లాడుతుండో..! వాడు పరంచా గడుతుండా .. ప్రధానమంత్రి అనుకుంటుండా..? మాటంటే పడడు.. ఎట్లా పనిచేయించుకొనుడు..?' తనలో తానే గొణుక్కున్నట్టుగా అన్నాడు మొకద్దాం.

వాన మరింత జోరందుకుంది. సూపర్‌వైజర్లు, ఇంజినీర్లు అక్కడే ఉన్న ఏయిర్‌కండిషన్డ్ బోగీలాంటి ఆపీసులోకి చొరబడ్డారు. పైకి అది బోగీ లాగా ఉన్నప్పటికీ లోపల అన్ని రకాల సౌకర్యాలుంటాయి. సోఫాలు, బెడ్‌లు, మినీ బార్లు అన్నీ అక్కడ అమర్చబడి ఉంటాయి. ప్రభుత్వ అధికారులు, బిల్డర్ స్నేహితులు వచ్చినప్పుడు రాత్రిళ్ళు అక్కడ పార్టీలు జరుగుతాయి. కూలీల, మేస్త్రీల రేకుల గదులు నిర్మాణంలో ఉన్న ఆ భవనానికి మరోపక్క ఉంటాయి. రాత్రుళ్ళు అక్కడికి పడవల్లాంటి కార్లు, కార్లలో అమ్మాయిలు రావడం పోవడం అక్కడి కూలీలు ఎన్నోసార్లు చూసినప్పటికీ పెద్దోళ్ళ వ్యవహారమనీ పట్టించుకునే సాహసం చేయలేదు.

అక్కడొక్కటి ఇక్కడొక్కటిగా ఉన్న బల్బులు మిణుకు మిణుకుమంటున్నాయి.

'ఈ వానల పరంచ కట్టుడు మాతోటి కాదు..' అంటూ దిగాడు భాస్కర్. భాస్కర్‌తో పాటే మిగతా కూలీలు కూడా దిగి వచ్చారు. మొకద్దాంకు కోపం నశాళానికెక్కింది.




'మాదర్‌చోద్‌గాళ్ళకు బాగా బలిసింది.. ఈ సూపర్‌వైజర్ నా కొడుకులు కూడా వీళ్ళను నెత్తికెక్కించు కుంటున్నారు. పనిగాకుంటే నన్ను తిడతరు. పని చేయించుకుంద మంటే అడ్డం వస్తరు..

అరేయ్.. భాస్కర్‌గా.. రేపు పొద్దుగాల వరకు ఈ పని గాకుంటే నీ సంగతి చెప్తా బంచోత్...' పిచ్చోడిలా అరవసాగాడు మొకద్దాం.

మొకద్దాంను పట్టించుకోకుండా షెడ్డుకింద ఉన్న డ్రమ్ముల వద్ద కాళ్ళూచేతులు కడుక్కోసాగారు భాస్కర్‌తో పాటు కూలీలంతా..

దాంతో మొకద్దాంకు మరింతా చిర్రెత్తుకొచ్చింది.

'భాస్కర్‌గా... దిక్కులేనోడివని పనిలో పెట్టుకొని సంబాలించు కుంటే నా నెత్తిమీదే చేతులు పెడుతున్నవ్ బిడ్డా.. జర పయిలంగ ఉండు.. నేను అసలే మంచోన్ని కాదు..' అన్నాడు మొకద్దాం.

'అది యాదికుండే సప్పుడు చేయక ఉంటున్న. లేకుంటే...' అర్ధాంతరంగా ఆగాడు భాస్కర్.

'లేకుంటే... లేకుంటే ఏం చేస్తవురా దిక్కులేని గాడిద కొడుకా..' అంటూ పైపైకి వచ్చాడు మొకద్దాం.

అంతలోనే.. ప్యూన్ పరుగెత్తుకుంటూ వచ్చి,

'మొకద్దాం..! బిల్డర్ కొడుకు వత్తుండట.. సూపర్‌వైజర్ సార్ రమ్మంటుండు..' అన్నాడు. ఆ మాట వినగానే మొకద్దాం ముఖం కాస్త ప్రసన్నంగా మారింది. బిల్డర్ కొడుకు వచ్చినప్పుడల్లా రాత్రుళ్ళు పార్టీలు బాగా జరుగుతాయి. మందులో, విందులో కమీషన్ బాగా మిగుల్తుంది మొకద్దాంకు.

ఊళ్లో దొరకు కుడిభుజంగా ఉండి గరీబోళ్ళను గోస పెట్టడం వల్ల అన్నలు తంతే ముప్పై ఏండ్ల కింద మొకద్దాం ముంబైలో వచ్చి పడ్డాడు. ముంబైల ఒక బిల్డర్ వద్ద కూలీగా చేరాడు. కానీ, దొర దగ్గర నేర్చుకున్న ట్రిక్కులన్నీ ఉపయోగించి తక్కువ కాలంలోనే మొకద్దాంగా ఎదిగాడు.

కూలీలకు జీతం పూర్తిగా ఇవ్వకుండా కమీషన్‌లు కొట్టడం, బిల్డర్ మిత్రుల పార్టీలకు పాలేరు పని చేయడం, అప్పుడప్పుడు అమ్మాయిల్ని తీసుకురావడం లాంటి పనుల్లో కమీషన్ సంపాదించడం అలవాటైంది మొకద్దాంకు.

తాను వదిలి వచ్చిన ఊళ్ళోనే పెద్ద బిల్డింగ్ కట్టుకున్నాడు. ముంబైలో బిల్డర్ వద్ద 'అయ్యా.. బాంచెన్..' అన్నట్టు ఉన్నప్పటికీ ఊళ్ళో మాత్రం పెద్దమనిషిగా పేరు సంపాదించు కున్నాడు. పేద రైతులకు అప్పివ్వడం, తన భూముల్లో వెట్టి చాకిరి చేయించుకోవడం లాంటి సహజగుణాలన్నీ ప్రదర్శించుకుంటాడు.

టౌన్‌లో రెండు టాకీసుల్లో పార్టనర్‌షిప్, మూడు బంగ్లాలు, ఒక వైన్‌షాప్ సంపాదించాడు. కొత్తరకం దొరతనంతో వెలిగిపోతున్నాడు.

బిల్డర్ సిబ్బందికి మొకద్దాం చేసే పనులన్నీ తెలుసు కానీ కుక్కలా పడిఉంటాడనీ, తమ అవసరాలు తీరుస్తాడని అతడ్ని ఏమీ అనడం లేదు.

వీడి గురించి తెలిసిన అక్కడి కూలీలకు, మేస్త్రీలకు వీడంటే గుర్రుగా ఉంటుంది. అవకాశం వస్తే తన్నాలన్నంతా కోపంగా ఉన్నా బడా బాబులకు దగ్గరోడని గమ్మున్నారు.

+++

'మొకద్దాం..! బిల్డర్ కొడుకు తన దోస్తులతో వస్తున్నాడు. మన దగ్గర ఉండే మందు అయిపోయింది. వెంటనే వెళ్ళి సరంజామా అంతా తీసుకురావాలి..' అన్నాడు సూపర్‌వైజర్..

'సార్..! గీ వానలో ఎక్కడ దొరుకుతుంది సరంజామా..!' నసిగాడు మొకద్దాం.

'నీ నసుగుడు నాకు ఏర్పాటే కానీ, డ్రైవర్ నువ్వు కలిసి వెళ్ళి ఎక్కడ్నుంచైనా తీసుకు రావాల్సిందే.. ఎంతైనా మంచిదే..' అంటూ నోట్ల కట్టలు చేతిలో పెట్టాడు సూపర్‌వైజర్. లోలోన నవ్వుకున్నాడు మొకద్దాం. జోరున కురిసే వానలో కారు ఆ కంపౌండ్ నుండి బయటకు పరుగెత్తింది. వాన మరింతా ముదిరిపోతోంది. మందు, దానికి కావాల్సిన సరంజామా దొరికే అడ్డాలు మొకద్దాంకు బాగా తెలుసు.

## గురువాక్యం

" సాంస్కృతిక వారధని సంక సరిచి నేనొస్తే
రాజకీయ వారధని రంగువేసి చెప్పె తమ్మీ..
పులి తోలు కప్పుకుంటే గాండ్రింపు రాదు సుమ్మీ
నక్కలాగ ఊలబెడితే కుక్క నక్క కాదు తమ్మీ ..!

" సొంత రాష్ట్రమొచ్చిందని బింకంగా రైలెక్కి
ఫర్లాంగు లైను గట్టి ఓటు మీద ఓటు వేస్తే
బొట్టుపెట్టి హారతిచ్చి సర్వేకి పిలిచినంక
వీసమంత ఫికరు లేక బొంబాయిల గూసుంటే
రాషన్‌కార్డు ఊడెననీ మోసమైన కబురొచ్చే..."

- మండల గుర్నాథ్.

గుడిసెలోకి వచ్చిన భాస్కర్‌కు మనసు మనసులో లేదు. తాను బతికే బతుకు మీద ఏదో అసంతృప్తి. గుడిసెలో కరెంట్ పోయినట్లుంది. దూరంగా సూపర్‌వైజర్ బోగీలో వెలుగులున్నాయి.

'ఛత్.. నీయవ్వ. ఆఖరికి కరెంట్ కూడా మాకు దిక్కుండదా..?' అనుకున్నాడు.

'అన్నా.. రొట్టెతింటవా..? అన్నం తింటవా..' అడిగింది చెల్లె. నిజానికి ఏమీ తినాలనిపించడం లేదు. విపరీతమైన వానవల్ల గుడిసెంతా పచ్చిపచ్చిగా ఉంది. కనీసం కూర్చొనేందుకు కూడా సరైన జాగా లేదు. చిన్న స్టూల్‌పై కూర్చుండి క్యాండిల్ వెలుగులో చెల్లె మిషిన్ కుడుతోంది. ఆమెకు అదే లోకం. చెల్లె వైపు ఒక చూపు చూసి, 'పాపం..! అమాయకురాలు.. దాని కోసం ఏం చేయలేకపోతున్నాను' అంటూ నిట్టూర్చాడు భాస్కర్. తన బతుకు, చెల్లె అమాయకత్వం, మొకద్దాం పీడన ఇవన్నీ గుర్తుకొచ్చి భాస్కర్‌లో అసహనం పెరిగిపోతోంది.

'ఏమైందన్న.. మాట్లాడతలేవు..' రెట్టించింది చెల్లె.

'ఏం లేదు.. నేను మళ్ళొస్తా.. నువ్వు తిని పండుకో..' అంటూ బయటకు వచ్చాడు భాస్కర్.

'గీ వానలో ఎటే..' అంటున్న చెల్లె మాటలు పట్టించుకోకుండా సైకిల్‌పై ఆ జోరు వానలో బయలుదేరాడు. వాన రయ్‌రయ్‌మంటూ ముఖానికి కొడుతోంది. భాస్కర్ గుండెలో మంట పెరుగుతోంది. తప్పదు.. ఇయ్యాల శేరు గుడుంబా కొడితే తప్ప నిద్ర పట్టదు. వాన నీళ్ళను చీల్చుకుంటూ సైకిల్ ముందుకెళ్తోంది.

+++

రాత్రి పన్నెండు గంటలు.

వాన జోరు కొంచం కూడా తగ్గలేదు. చుట్టుపక్కల ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. కార్మికుల గుడిసెల నిండా నీళ్ళే. కొందరు నిర్మాణంలో ఉన్న భవనంలోకి వెళ్ళి తలదాచుకున్నారు. భాస్కర్ చెల్లె అన్న ఎప్పుడు వస్తాడో తెలియక అదే గుడిసెలో ఒక మూలగా ఒదిగి కూర్చొంది. చుట్టూ నీళ్ళు.. చలికి వణుకుతోంది.

ఆఫీస్ బోగీలో వెచ్చగా ఉంది. బిల్డర్ కొడుకు, అతడి స్నేహితుడు, ఒక సూపర్‌వైజర్, ఒక ఇంజినీరు, మొకద్దాం మూడో రౌండ్‌లో ఉన్నారు. మొకద్దాం పెంపుడు కుక్కలాగా బోగీలో కింద కూర్చున్నాడు. విలాసవంతమైన సోఫాలో మిగతావాళ్ళంతా సెటిల్ అయ్యారు. ఎదురుగా ఉన్న ముప్పై అరించుల టీవీ స్క్రీన్‌పై సన్నీ లియోన్ పోర్న్ ఫిల్మ్ వేడెక్కిస్తోంది. నాలుగో పెగ్గు తర్వాత బిల్డర్ కొడుకు ఒక్క ఉదుటున లేచాడు.

'మొకద్దాం..! అమ్మాయి కావాలి..' ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు మొకద్దాం. మిగతా వాళ్లు కూడా..

అమ్మాయిల్ని తెచ్చుకోవడం అక్కడ కొత్తేం కాదు. కానీ ఆ రాత్రి, బోరువానలో అమ్మాయంటే.. కుదిరే పనికాదు. ఆ విషయం మొకద్దాంకు కూడా తెలుసు.

'ఇప్పుడది కాని పని సారు..! ఈ రాత్రి, ఈ వానలో ఎలుకలు కూడా బయటకు రావు.. అప్పుడే చెప్పితే అయిపోయేది..' అన్నాడు మొకద్దాం. చివ్వున చూశాడు బిల్డర్ కొడుకు. ఆ చూపులకు అర్థం మొకద్దాంకు తెలుసు. కోట్లకు పడగలెత్తిన బిల్డర్ కొడుకు. కాదు.. లేదు అని వినడం అలవాటు లేకుండా పెరిగాడు. పైగా నాలుగో రౌండ్ పూర్తి చేశాడు. ఇప్పుడు అడిగింది ఏర్పాటు చేయకపోతే తన్ని తగిలేస్తాడు. తండ్రితో వేగొచ్చు కానీ ఈ కొడుకుతో పెట్టుకుంటే పుట్టగతులుండవన్న సంగతి మొకద్దాంకు బాగా తెలుసు.

'అంటే.. గింత చీకట్ల, వానల బయటకు పోరాదు గదా అని...' నసిగాడు మొకద్దాం. నవ్వాడు బిల్డర్ కొడుకు.


'బయటకు పోరాకపోతే ఇక్కడే చూడు..' అన్నాడు.

'గీ కూలోల్ల ఇండ్లల్ల ఎవరుంటరు సార్.. అంతా లొల్లాయోల్లే..!' అన్నాడు మొకద్దాం.

'నీకు కళ్లు దొబ్బినయ్ మొకద్దాం..! లేకుంటే నువ్వు కావాలనే దాస్తున్నవ్ అనిపిస్తుంది. చమ్డాలు తీస్తా..'

'ఇక్కడెవరున్నారు సార్..' మొకద్దాం కళ్ళలో కాస్త ఆశ్చర్యం.

'భాస్కర్ గాడి చెల్లె ఉంది గదా..' మొకద్దాం కళ్ళు అల్చిప్పలంత విచ్చుకున్నయి. భాస్కర్‌గాడి చెల్లె రూపం ఆ కళ్ళ ముందు కదలాడింది. పద్దెనిమిదేండ్ల పడుచు ప్రాయం. బింకంగా ఉంటుంది. అమాయకత్వంతో కళ్ళు మెరుస్తుంటాయి. అవయవాల పొందిక బాగుంటుంది. కానీ దాన్ని బిల్డర్ కొడుకు ఎప్పుడు చూశాడబ్బా..! అనుకున్నాడు మొకద్దాం.




'ఇక్కడ ఉన్నవాళ్ళందరి గురించి నాకు తెలుసు మొకద్దాం..' వక్రంగా నవ్వుతూ అన్నాడు బిల్డర్ కొడుకు.

'అయినా కష్టం సారు..! ఆ భాస్కర్‌గాడు బాగా మోరుదోపోడు. ఎవ్వడికీ భయపడడు. చంపేస్తాడు..' అన్నాడు మొకద్దాం.

'అబే ఓ కఫన్ చోర్..! నువ్వొక వేస్ట్ గాడివి. మొకద్దాం అన్నట్టే కానీ నెట్‌వర్క్ లేదేంట్రా.. భాస్కర్‌గాడు గుడుంబా తాగేందుకు వెళ్ళి ఇంకా రాలేదు. ఏం చేస్తావో.. ఎలా చేస్తావో.. పది నిమిషాల్లో అది నా దగ్గర ఉండాలె.. గెటౌట్..' అరుస్తూ అయిదో పెగ్గు గొంతులో పోసుకున్నాడు. స్క్రీన్ పై సన్నీ లియోన్ విన్యాసాలు పోతోంది. మొకద్దాం చూపులకు అర్థం తెలిసిన బిల్డర్ కొడుకు వందనోట్ల కట్టను విసిరేశాడు. మొకద్దాం మెల్లిగా బయటకు కదిలాడు.

+++

గుడిసె చుట్టూ నీళ్ళు నిండాయి. గుడిసెలో చీకటిగా ఉంది. వానలో మొకద్దాం తడిసి ముద్దయ్యాడు.

'అమ్మాయి..! ఓ అమ్మాయి..!' అంటూ తలుపు తడుతూ పిలిచాడు మొకద్దాం.

'ఎవరూ..'

'నేనమ్మా..! మొకద్దాంని.. మీ అన్నయ్య గుడుంబా తాగి పడిపోయాడు. బిల్డర్ కొడుకు చూసి తన కార్లో తీసుకొచ్చాడు. ఆఫీస్ బోగీలో ఉన్నాడు. నిన్ను రమ్మన్నాడు..'

కంగారుగా రేకు తలుపు తీసింది.

'అయ్యో..! అన్నకు ఏం కాలేదు కదా..!' అంటూ బోరుమని ఏడ్వసాగింది.

'ఏడ్వకు గానీ దా..' అంటూ భుజం పట్టి కదిలించాడు.

బోగీలోకి చేరుకున్న వెంటనే తలుపులు మూసేసారు. స్పీకర్‌లో సౌండ్ పెంచారు. అక్కడి దృశ్యం చూడగానే ఆ అమ్మాయి భయంతో వణికిపోయింది.

'ఇదేంది..! అన్న ఎక్కడున్నాడు..' భయంతో మాటలు రావడం లేదు.

'ఇప్పుడు అన్నెందుకు గానీ రా..' అంటూ పశువులా మీద పడ్డాడు బిల్డర్ కొడుకు. అటాచ్డ్ రూంలోకి చేరుకున్నారు మిగతా వారంతా.

అరగంట పెనుగులాట తర్వాత, ఘోరం జరిగిపోయాక పక్క రూం తలుపు తెరుచుకుంది. సోఫాపై గాయపడ్డ లేడి పిల్లలా అర్ధనగ్నంగా ఉన్న పిల్లను చూసే సరికి ఇంజినీర్‌కు నోరూరింది. బిల్డర్ కొడుకు వైపు చూశాడు. కళ్ళతోనే సైగ చేశాడు బిల్డర్ కొడుకు.

'కానీ నేను ఇక్కడే ఉంటాను..' అన్నాడు పైశాచికంగా..

ఇంజినీర్ భాస్కర్ చెల్లెను ఆక్రమించుకునే ప్రయత్నంలో ఉన్నప్పుడు, అకస్మాత్తుగా దభీమనీ బోగీ తలుపులు విరిగిపడ్డాయి.

ఎదురుగా కాలయముడిలా భాస్కర్ నిలబడి ఉన్నాడు. ఆయన చేతిలో పొడవైన గడ్డపార నల్లగా తళతళలాడుతోంది. వెనగ్గా పెద్దమనిషిలాంటి ఓ మేస్త్రీ...

ఒక్క క్షణం పాటు అక్కడ నిశ్శబ్దం అలుముకున్నప్పటికీ, బిల్డర్ కొడుకు వెంటనే తేరుకున్నాడు.

'చల్ భే.. నీ చెల్లెను తీసుకొని పో.. రేపొచ్చి పైసలు తీసుకుపో..' అన్నాడు నిర్లక్ష్యంగా.. భాస్కర్ గునపంతో ముందుకు కదిలాడు. సాక్షాత్తు యముడే పాశం తీసుకొని వస్తున్నట్లుగా ఉంది.

'చంపెయ్ భాస్కర్.. ఈ బిల్డర్ ల... కొడుకులకు బాగా కావురం పట్టింది. చంపు..' అరుస్తున్నాడు మేస్త్రీ.

భాస్కర్ ముందుకు కదిలాడు. బిల్డర్ కొడుకుకు, ఇంజినీర్‌కు, అక్కడున్నవారందరికీ చలి చెమటలు పట్టసాగాయి. మొకద్దాం ఓ మూలకు ఒదిగి కూర్చొని వెక్కుతున్నాడు.

'అరేయ్.. జాతి తక్కువ బద్మాష్ కొడుకా..!' అంటూ ముందుకు కదిలిన భాస్కర్ మెరుపు వేగంతో మొకద్దాం మెడలో గునపం గుచ్చాడు. ఒక్క నిమిషం విలవిలలాడిన మొకద్దాం అచేతనంగా పడిపోయాడు. అక్కడ సూది మొన వినిపించేంతగా నిశ్శబ్దం...!

'ఏం జేసినవ్‌రా భాస్కర్..? వాడ్ని చంపమంటే వీడ్ని చంపినవేందిరా..' కసిగా, కంగారుగా అడిగాడు మేస్త్రీ.

'నీకెరుకలే కాకా..! ఈ బిల్డర్ బాడ్‌కావ్‌ల వద్ద పైసల బలం తప్ప ఇంకేం లేదు. ఈ బడాచోర్‌గాళ్ళను మనసొంటోళ్ల మీదికి ఎగదోసి, పాపం పనులు చేయించి డబ్బులు సంపాదించేది ఇలాంటి మొకద్దాం గాడిదలే.. ఈ బిల్డర్‌ల దేంది కాకా..! ఎప్పుడైనా వీళ్ళ మదం అణచవచ్చు. కానీ మనతోనే ఉంటూ, మనలో ఒకడిగా ఉంటూ, మనల్ని అన్ని రకాలుగా అన్యాయం చేస్తున్న ఇసొంటి మొకద్దాంలే మన శత్రువులు కాకా..! బయటోళ్ళతో కొట్లాడుడు కష్టం కాదే.. కానీ మన మధ్య ఉంటూ మనకు ద్రోహం చేసేవారిని ముందుగా శిక్షించాలె. మనందరం మంచిగుంటే మనవైపు చూసే దమ్ము ఎవడికి ఉండదు. అందుకే వీడికి ఈ శిక్ష.. గిట్లాంటోల్లు ఉన్నందుకే దేశంల దొరలు, ఇక్కడ బిల్డర్‌లు మనల్ని నాశనం చేస్తున్నరు' భాస్కర్ కళ్లు ఇంకా చింతనిప్పులా రగుల్తునే ఉన్నాయి

సోఫాపై భాస్కర్ చెల్లె నిస్సత్తువుగా పడి ఉంది. మొకద్దాం తెగిన మెడ నుండి కారిన రక్తం, నేలపై ఒలికిపోయిన విస్కీలో కలిసి బోగీని తడుపుతోంది.

బయట వాన పూర్తిగా వెలిసిపోయింది. తూర్పు నుండి వెలుగు రేఖలు ఆకాశంలో పరుచుకుంటున్నాయి.

❀❀❀

# మార్పు


- గుండారి శ్రీనివాస్
సెల్: ౦౯౯౩౦౯౦౧౦౯౦


సాహితీ దర్పణం


ఒక అక్షరం మారుస్తుంది

పదం అర్థాన్ని...
ఒక పదం మారుస్తుంది
వాక్యం అర్థాన్ని...
ఒక వాక్యం మారుస్తుంది
పేరా అర్థాన్ని...
ఒక పేరా మారుస్తుంది
పేజీ అర్థాన్ని...
ఒక పేజీ మారుస్తుంది
పుస్తకం అర్థాన్ని...
ఒక పుస్తకం మారుస్తుంది
జీవితం అర్థాన్ని...
ఒక జీవితం మారుస్తుంది
సమాజం అర్థాన్ని...
ఒక సమాజం మారుస్తుంది
దేశం అర్థాన్ని...
నువ్వు వేసే ప్రతి అడుగు
నీ జీవిత గమనాన్ని మారుస్తుంది
మారంది ఒక్క మార్పు మాత్రమే
మిత్రమా...!
మార్పును ఆహ్వానించు
మార్పును స్వీకరించు
మార్పే ఒక బడి..
మార్పే ఒక గుడి...!!

❀❀❀



# Property Sub Committee Members
## మహాసభ ఆస్తుల పురోగతి, ప్రగతి కోసం ప్రత్యేక సబ్ కమిటీ సభ్యులు


**పోతు రాజారాం**
ధర్మకర్తల మండలి చైర్మెన్


**అనుమల్ల రమేశ్**
ధర్మకర్తల మండలి కార్యదర్శి


**సంగం ఏక్‌నాథ్**
అధ్యక్షులు


**యాపురం వెంకటేశ్వర్**
ప్రధానకార్యదర్శి


**మార్గం రాజ్‌పాల్**
ధర్మకర్తల మండలి సభ్యులు


**రాజ్‌గిరి అశోక్**
ధర్మకర్తల మండలి సభ్యులు


**మర్రి జనార్ధన్**
ధర్మకర్తల మండలి సభ్యులు


**నీల నాగేశ్వర్**
ధర్మకర్తల మండలి సభ్యులు


**ద్యావరిశెట్టి గంగాధర్,**
పరిపాలన శాఖ ఉపాధ్యక్షులు


**బడుగు విశ్వనాథ్**
కోశాధికారి


**కస్తూరి హరిప్రసాద్**
కార్యవర్గ సభ్యులు



**కె. బాబురావు**
ప్రముఖ ఇంజీనియర్


**మాదిరెడ్డి కొండారెడ్డి**
ప్రముఖ భవన నిర్మాత


**డి. కమలకార్**
సివిల్ కాంట్రక్టర్


**సుల్గే శ్రీనివాస్**
హెరిటేజ్ భవనాల స్పెషలిస్ట్

# Constitution Amendments Sub Committee Members
## ఆంధ్రమహాసభ రాజ్యాంగ సవరణ సబ్ కమిటీ సభ్యులు


**పోతు రాజారాం**
ధర్మకర్తల మండలి చైర్మెన్


**అనుమల్ల రమేశ్**
ధర్మకర్తల మండలి కార్యదర్శి



**సంగం ఏక్‌నాథ్**
అధ్యక్షులు


**యాపురం వెంకటేశ్వర్**
ప్రధానకార్యదర్శి


**పిట్ల బాలక్రిష్ణ**
సంయక్త కార్యదర్శి – సాహిత్య & క్రీడ విభాగము


**కె.ఎస్. క్రిష్ణమూర్తి**
సీనియర్ సభ్యులు


**కొత్తపల్లి రమేశ్‌బాబు**
సీనియర్ సభ్యులు


**ఎమ్.వీ. గుప్తా**
సీనియర్ సభ్యులు


**ఓ. సుబ్రహ్మణ్యం**
సీనియర్ సభ్యులు


**గజం సుదర్శన్**
సీనియర్ సభ్యులు


**జిల్లా గోవర్ధన్**
సీనియర్ సభ్యులు

"**Darpanam**" The official inhouse monthly news letter of "The Bombay Andhra Mahasabha & Gymkhana"
*(For Members only)* July 2015

# స్వర్ణోత్సవ వివాహ శుభాకాంక్షలు

50 Years

ఆంధ్రమహాసభలో సీనియర్ సభ్యులు, మహాసభలో పలు పదవుల్ని విజయవంతంగా నిర్వహించి, నేటితరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచి, మహాసభ ప్రగతిపథ ప్రస్థానంలో అసమాన సేవలందించిన గురుతుల్యులు

## శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి గారు మరియు కె. వరలక్ష్మి

దంపతుల వివాహ స్వర్ణోత్సవ దినోత్సవ సందర్భంగా ఆంధ్రమహాసభ ధర్మకర్తల మండలి, కార్యవర్గం, మహిళాశాఖ మరియు సిబ్బంది తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అందిస్తున్నాం.

'మీ దంపతులిద్దరూ ఆదర్శదంపతులుగా చిరకాలం ఇలాగే ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలనీ మనసారా ఆకాంక్షిస్తున్నాం.



**ధర్మకర్తల మండలి • కార్యవర్గం • మహిళాశాఖ మరియు సిబ్బంది**